www.vaarthavedhikasurya.com

PRGI.NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 1 | సంచిక: 312 | బుధవారం, 8 ఏప్రిల్, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 1 | ISSUE : 312 | WEDNESDAY, APRIL 8, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


10 నుంచి భానుడి

## అసలైన భగభగలు

2 లో..



# ఈ రాత్రికే అంతం

## ఒక నాగరికత తుడిచిపెట్టుకుపోతుంది

- ఇరాన్‌పై అణుదాడి చేస్తామన్నట్లుగా మంగళవారం ట్రంప్ పరోక్ష హెచ్చరిక
- అధ్యక్షుడు మాత్రమే వాడగలిగే టూల్ ఉపయోగించే అవకాశం
- ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ వెల్లడి
- ఇరాన్‌పై అణుదాడి అవకాశాలను తోసిపుచ్చిన వైట్‌హౌస్
- దేశం కోసం ఆత్మార్పణకు కోటిన్నర మందిమి సిద్ధం: ఇరాన్ అధ్యక్షుడు
- సంధికి విధించిన డెడ్‌లైన్ ముగియక ముందే దాడులు
- ఖార్గ్ ద్వీపంపై ఇజ్రాయెల్, అమెరికా బాంబుల వర్షం
- రైల్వే లైన్లు, వంతెనలే లక్ష్యం
- ఇరాన్ పౌరులు రైళ్లు వాడొద్దని ఇజ్రాయెల్ హెచ్చరిక
- వాయువ్య ఇరాన్‌లో వైమానిక దాడుల్లో 18 మంది మృతి
- గడువు ముగియక ముందే చర్యలు
- ఇరాన్‌పై విరుచుకుపడ్డ ఇజ్రాయెల్
- వంతెనలు, రైల్వే ఆస్తులు ధ్వంసం
- అల్బోర్జ్‌లో 18మంది మృతి



వాషింగ్టన్/ టెహ్రాన్, ఏప్రిల్ 7: బాంబు దాడులతో ఎంతగా విధ్వంసం సృష్టిస్తున్నా ఇరాన్ లొంగకపోవటంతో ఆగ్రహంతో రగిలిపోతున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. విపరీత నిర్ణయం తీసుకునే ప్రమాదం కనిపిస్తోంది. మంగళవారం ఆయన చేసిన వ్యాఖ్యలు ఇరాన్‌పై అణ్వాయుధ దాడి చేయొచ్చనే అనుమానాలు కలిగించాయి. ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కూడా అలాంటి వ్యాఖ్యలే చేయటంతో 'అణు' భయాలు మరింత పెరిగాయి. తాత్కాలిక కాల్పుల విరమణ సంధికి విధించిన గడువు మంగళవారం రాత్రి (భారత కాలమానం ప్రకారం బుధవారం ఉదయం 5.30 గంటలకు)తో ముగియగా, అంతకు కొన్ని గంటల ముందు ట్రంప్ ట్రూత్ సోషల్‌లో ఓ పోస్టు పెట్టారు. 'ఒక నాగరికత మొత్తం ఈ రాత్రికే (మంగళవారం రాత్రి) అంతం కాబోతోంది. దానిని మళ్లీ వెనక్కు తీసుకురావటం అసాధ్యం. అలా జరగటం నాకు ఇష్టం లేదు. కానీ, తప్పేట్లు లేదు. అక్కడిపాలనను పూర్తిగా మార్చివేసిన తర్వాత.. భిన్నంగా ఆలోచించే తెలివైన వ్యక్తులు కొందరు మిగిలారు. ఎవరికి తెలుసు... ఈ రాత్రికే విప్లవాత్మకమైన పరిణామం జరుగుతుందేమో..!సుదీర్ఘమైన ప్రపంచ చరిత్రలో మిగతా 2లో..

## యుద్ధంవల్ల పశ్చిమాసియాకు 10వేల విమాన సర్వీసులు రద్దు: కేంద్రం

న్యూఢిల్లీ: ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. అయితే ఈ ఉద్రిక్తతలు మొదలైనప్పటి నుంచి భారత విమానయాన సంస్థలు పశ్చిమాసియాకు విమాన సర్వీసులను రద్దు చేస్తూ వస్తున్నాయి. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు మొత్తం భారత్ నుంచి పశ్చిమాసియాకు మొత్తం 10వేల విమాన సర్వీసులు రద్దయినట్లు పౌరవిమానయాన శాఖ వెల్లడించింది. యుద్ధానికి ముందు భారత్ నుంచి పశ్చిమాసియాకు రోజుకు 300 నుంచి 350 వరకు విమాన సర్వీసులు నడిచేవి. ఘర్షణల కారణంగా ఆ సంఖ్య ఇప్పుడు 80-90కి పడిపోయిందని పౌరవిమానయాన శాఖ తెలిపింది. ఇదిలావుంటే సుదూర విమాన ప్రయాణాలకు సంబంధించి మిగతా 2లో..

## రాబోయే 48 గంటలు బయటకు రావొద్దు!

- ఇరాన్‌లోని ఇండియన్లకు భారత ఎంబసీ సూచన

టెహ్రాన్: ఇరాన్‌లోని ప్రవాస భారతీయులు అప్రమత్తంగా ఉండాలని టెహ్రాన్‌లోని భారత ఎంబసీ మంగళవారం ఒక అడ్వైజరీ జారీచేసింది. భారత పౌరులు ఇండ్లల్లోనే ఉండాలని, కనీసం 48 గంటలు తమ తమ ప్రాంతాలను వీడొద్దని ఎంబసీ సూచించింది. ఎమర్జెన్సీ ఫోన్ నంబర్లు.. 989128109115, 989128109102, 989128109109, 98993 2179359లను అందుబాటులో ఉంచుతున్నట్టు తెలిపింది.



### పినరయి విజయన్‌కు మోడీ

# గాడ్ ఫాదర్

- అందుకే బంగారం చోరీ, స్మగ్లింగ్ కేసులో ఆయనకు రక్షణ
- మూడింట రెండొంతుల మెజార్టీతో యుడిఎఫ్ గెలవబోతోంది
- కేరళంకు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో సిఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు
- ఆ రాష్ట్రంలో విజయాలన్నీ యూడీఎఫ్ ప్రభుత్వాల హయాంలోనే
- విజయన్ లేఖకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తిరిగి లేఖ

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 7:

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌ల మధ్య మౌన అవగాహన ఉందని ఆరోపిస్తూ, ప్రధాని మోదీ విజయన్‌కు గాడ్‌ఫాదర్‌గా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మంగళవారం వారిపై తన దాడిని తీవ్రతరం చేశారు. కేరళ వ్యాప్తంగా అనేక నియోజకవర్గాల్లో ప్రచారం చేస్తున్న రేవంత్, ఆరోపణలు ఎదుర్కొంటున్న అవకతవకలు, పెండింగ్‌లో ఉన్న కేసులు ఉన్నప్పటికీ మోదీ విజయన్‌ను రక్షిస్తున్నారని ఆరోపించారు. అదే సమయంలో, గాంధీ కుటుంబాన్ని కేంద్రం వేధిస్తోందని వర్ణిస్తూ ఇతర ప్రాంతాల్లో ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి తన రాజకీయ దనను మరింత పదునుపెడుతూ, విజయన్‌ను మరో మోదీగా అభివర్ణించారు. వారిద్దరి మధ్య రహస్య పొత్తు ఉందని, వారిని మోదీ సోదరులుగా పేర్కొన్నారు. కేరళ ఓటర్లు ఈ సమీకరణాన్ని గుర్తించారని, కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్‌కు అనుకూలంగా రాజకీయ మార్పు వస్తుందని అంచనా వేస్తున్నారని ఆయన నొక్కి చెప్పారు. కేరళ ప్రజలు సరైన నిర్ణయం తీస్కుకుంటారు, కేరళలో మార్పు ఆసన్నమైంది, అని ఆయన అన్నారు. తదుపరి యూడీఎఫ్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం, ఉద్యోగ కల్పనపై దృష్టి సారిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. కేరళ యొక్క పటిష్టమైన పంచాయతీ రాజ్ వ్యవస్థను రేవంత్ అంగీకరించినప్పటికీ, దాని విజయాన్ని మాజీ కాంగ్రెస్ ముఖ్యమంత్రులు కె. కరుణాకరన్ మరియు ఊమెన్ చాందీలకు ఆపాదించారు. పినరాయి విజయన్ శకం ముగిసింది, ఆయన 120 నెలల పాలన వైఫల్యానికి ప్రతీకగా మిగతా 2లో..

## నిమ్స్‌లో లైనాక్ సేవలు ప్రారంభం

- ఇకపై క్యాన్సర్ రోగులకు కచ్చితమైన రేడియేషన్ చికిత్స అందుబాటులోకి
- హాజరైన ఆరోగ్య శాఖా మంత్రి దామోదర రాజనర్సింహ



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 7:

నిమ్స్ ఆసుపత్రిలో మంగళవారం నాడు ఆరోగ్య శాఖా మంత్రి దామోదర రాజనర్సింహ లైనాక్ సేవలను ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ నిమ్స్ అత్యాధునిక లైనాక్ సేవలను ఈరోజు ప్రారంభించుకున్నాం, దీంతో క్యాన్సర్ రోగులకు ఖచ్చితమైన రేడియేషన్ చికిత్స అందుబాటులోకి వచ్చింది. ఈ సేవల ప్రారంభంతో తెలంగాణలో క్యాన్సర్ చికిత్స మరింత బలోపేతం అవుతోంది. ఈ ఆధునిక సాంకేతికతతో ట్యూమర్పై మాత్రమే ప్రభావం చూపించి, ఆరోగ్య కణజాలాన్ని కాపాడే చికిత్స అందించగలుగుతున్నామని అన్నారు. ట్రూ బీమ్ సిస్టమ్తో తక్కువ సమయంలోనే మెరుగైన ఫలితాలు సాధించే అవకాశం కల్పించాం. క్యాన్సర్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ఆధునిక వైద్య సదుపాయాలను మరింత విస్తరిస్తున్నాం. రాష్ట్రంలో మిగతా 2లో..

## రేవంత్.. హద్దులు దాటొద్దు

- వ్యక్తిగత దూషణలతో బలమైన వైఖరిని చాటలేరు
- కేరళ అభివృద్ధిని కాంగ్రెస్ ఖాతాలో వేయడం దుర్మార్గం
- రేవంత్‌రెడ్డికి కేరళ సీఎం విజయన్ కౌంటర్



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 7:

రాజకీయ కారణాలతో మర్యాద హద్దులు దాటి భాషను ప్రయోగించడం, వ్యక్తిగత దూషణలకు పాల్పడటం ఏమాత్రం సమ్మతం కాదని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ పేర్కొన్నారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి డీఎల్‌ఎఫ్ ప్రభుత్వంపై విమర్శలు చేయడాన్ని విజయన్ వ్యతిరేకించారు. రేవంత్‌రెడ్డి ప్రసంగాలు, ఆయన చేసిన ట్వీట్లకు ఒకేసారి కౌంటర్ ఇచ్చారు. ఎస్డీజీ ఇండెక్స్‌లో కేరళ, తెలంగాణ స్థానాలను పోల్చారు. అనేక అంశాల్లో తెలంగాణ కన్నా కేరళ ముందు వరుసలో ఉన్నదని చురకలు అంటించారు.

### అన్నీ కాంగ్రెస్ ఖాతాలో వేస్తే ఎలా?

నీతి ఆయోగ్ ఎస్డీజీ ఇండెక్స్ 2023-24లో కేరళ 79 పాయింట్లతో మొదటి స్థానం దక్కించుకోవడాన్ని కాంగ్రెస్ ముఖ్యమంత్రుల ఖాతాలో వేయడాన్ని విజయన్ తీవ్రంగా ఖండించారు. కేరళలో అధికారంలోకి వచ్చిన మొదటి కమ్యూనిస్ట్ ప్రభుత్వం 'అగ్రారియన్ రిలేషన్స్ బిల్' (వ్యవసాయ సంబంధాల బిల్లు)ను మిగతా 2లో..

## ఈ నెల 12 తర్వాత ఇంటర్ రిజల్ట్స్

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 7:

ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఇంటర్ ఫలితాల విడుదలపై సస్పెన్స్ కొనసాగుతుంది. ఈ వారం ఫలితాలు వస్తాయని ఆశించిన విద్యార్థులు మరికొన్ని రోజులు నిరీక్షించక తప్పదు. తాజా సమాచారం ప్రకారం.. వచ్చే వారం తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఏప్రిల్ 12 నుంచి 15వ తేదీ మధ్యలో ఫలితాలను వెల్లడించేందుకు ఇంటర్ బోర్డు అధికారులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన స్పాట్ వాల్యూయేషన్ ప్రక్రియ చివరి దశకు చేరుకుంది. మరో రెండు రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తిగా ముగియనుంది. గత అనుభవాలను మిగతా 2లో..

## యువతకు ఉపాధి కల్పనకే ఏటీసీలు

- నిరుద్యోగులకు ఉపాధి కల్పన కోసమే రూ.46 కోట్లతో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ఏర్పాటు
- మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్ రెడ్డి

హుజూర్‌నగర్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 7:

నిరుద్యోగులకు ఉపాధి కల్పన కోసమే రూ.46 కోట్లతో అడ్వాన్స టెక్నాలజీ సెంటర్ల(ఏటీసీ)ను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్‌లోని ఫణిగిరిగుట్ట వద్ద ఏటీసీని సందర్శించి, విద్యార్థుల నుద్దేశించి మాట్లాడారు. ఈ కేంద్రాన్ని టాటా కంపెనీ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వ ఏర్పాటు చేసిందని, ఇందులో ప్రస్తుతం 172 మంది విద్యార్థులు వివిధ కోర్సులో శిక్షణ తీసుకుంటున్నారని తెలిపారు. ఈ కేంద్రంలో శిక్షణ పొందిన వారు స్వతహా ఉపాధి పొందడంతో పాటు ఉద్యోగాలను సాధించేందుకు అవకాశం ఉంటుందన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో ప్రతీ విద్యార్థికి రూ.2 వేలు చొప్పున ఉపకార వేతనాలు ఇస్తామని, ఆర్వో ప్లాంట్, మరుగుదొడ్లు, ఇతర మౌలిక వసతులను మూడు నెలల్లో పూర్తి చేస్తామన్నారు. రూ.14కోట్లతో ఐటీఐ భవనం కూడా నిర్మిస్తున్నామని, అక్కడ బేసిక్ శిక్షణ, ఏసీటీలో టెక్నాలజీపై శిక్షణ ఇస్తారన్నారు. ఐటీఐ సకాలంలో పూర్తి చేసేలా కాంట్రాక్టర్ చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. కార్యక్రమంలో కలెక్టర్ తేజ్‌సనందలాల్ పవార్, ఎస్పీ నర్సింహ, మునిసిపల్ చైర్మన, వైస్‌చైర్మన్లు శ్రీనివాస్, మల్లిఖార్జునరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన రాధిక, ప్రిన్సిపాల్ శ్రీరాములు, ఆర్డీవో శ్రీనివాసులు, తహసీల్దార్ కవిత తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణలో వలంటీర్ల వ్యవస్థ

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 7:

తెలంగాణలో వాలంటీర్ల వ్యవస్థను తీసుకురానున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. ప్రతీ రెవెన్యూ గ్రామానికి ముగ్గురు చొప్పున మొత్తం 30 వేల మందిని నియమించనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో భూసారాన్ని పరిరక్షించేందుకు ఈ సాయిల్ హెల్త్ వాలంటీర్లు పనిచేస్తారని పేర్కొన్నారు. ఇప్పటికే ఎంపికైన తొలి దశ వాలంటీర్లకు ట్రైనింగ్ ప్రారంభించినట్లు వెల్లడించారు. రైతులు రసాయనాలను తగ్గించి.. భూసారాన్ని కాపాడేందుకు ఈ వాలంటీర్లు పనిచేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో భూసారాన్ని కాపాడేందుకు మిగతా 2లో..

మిగతా 2లో..

సంపుటి: 1 సంచిక: 312 వార్త వేదిక సూర్య || బుధవారం, 8 ఏప్రిల్, 2026 ||

# ఈ రాత్రికే అంతం

(మొదటి పేజీ తరువాయి)

ఈ రాత్రి ఒక ముఖ్యమైన మార్పును చూడబోతున్నాం. 47 ఏళ్ల నిర్బంధం, అవినీతి పాలన ఎట్టకేలకు అంతం కాబోతోంది' అని ట్రంప్ పేర్కొన్నారు. ఆ తర్వాత కొద్దిసేపటికే జేడీ వాన్స్ కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. 'అధ్యక్షుడు మాత్రమే ఉపయోగించగలిగే ఒక వస్తువు (టూల్)ను అమెరికా వాడే అవకాశం ఉంది. మా టూల్‌కిట్లలో ఇప్పటివరకూ వాడాలని నిర్ణయించుకోని ఒక వస్తువు ఉంది. ఆ విషయం వాళ్లు (ఇరాన్) అర్థం చేసుకొంటే మంచిది. ఆ వస్తువును వాడాలా వద్దా? అనేది అమెరికా అధ్యక్షుడు మాత్రమే నిర్ణయించగలరు. ఇరాన్ తన పద్ధతి మార్చుకోకపోతే దానిని వాడే అంశాన్ని అధ్యక్షుడు పరిశీలిస్తారు' అని పేర్కొన్నారు.



### ఖర్గ్‌పై క్షిపణుల వర్షం..

టెహ్రాన్: ఇరాన్ వ్యూహాత్మక చమురు కేంద్రమైన ఖర్గ్ ద్వీపంలోని 50సైనిక లక్ష్యాలపై అమెరికా సైన్యం మంగళవారం దాడి చేసినట్లు ది వాల్ స్ట్రీట్ జర్నల్ తెలిపింది. కాల్పుల విరమణ ఒప్పందం కుదుర్చుకోవడానికి ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన గడువు మంగళవారం రాత్రి 8 గంటలకు (భారత కాలమానం ప్రకారం బుధవారం ఉదయం 5.30 గంటలు) ముగియడానికి కొన్ని గంటల ముందు ఈ దాడులు జరిగినట్లు ఇరాన్‌కు చెందిన పాక్షిక అధికారిక మెహర్ వార్తా సంస్థ మొదటగా తెలియచేసింది. తన కాల్పుల విరమణ ప్రణాళికను ఇరాన్ తిరస్కరించినందుకు తాను చాలా కలత చెందానని ప్రకటించి ఒప్పందం కుదుర్చుకోవడంలో ఇరాన్ విఫలమైన పక్షంలో భారీ మూల్యాన్ని చెల్లించుకోక తప్పదని ట్రంప్ హెచ్చరించిన మరుసటి రోజే ఈ దాడులు జరిగాయి. అయితే ఇరాన్ మాత్రం విస్తృత షరతులతో కూడిన శాశ్వత యుద్ధ ముగింపును డిమాండ్ చేస్తున్నది. ఒప్పందానికి రాకపోతే తీవ్ర పర్యవసానాలను ఎదుర్కోవలసి వస్తుందని కూడా ట్రంప్ ఇరాన్‌ని హెచ్చరించారు.

### వంతెనలు, రైల్వే ఆస్తులు ధ్వంసం

ఇరాన్‌లోని ప్రధాన రవాణా మౌలిక సదుపాయాలపై మంగళవారం యూఎస్-ఇజ్రాయెల్ వైమానిక దాడులు జరిపాయి. రెండు రైలు వంతెనలు, ఒక రైల్వే స్టేషన్ సహా నాలుగు రైల్వే ఆస్తులతో పాటు ఒక ప్రధాన హైవేను ధ్వంసం చేశాయి. హోలీసిటీ కామ్ నగరంలోని ఒక వంతెనతో పాటు కాషన్‌లోని ఒక రైలు వంతెనను కూల్చివేశాయి. కాషన్‌లో ఇద్దరు పౌరులు మృతి చెందినట్టు అధికారులు ప్రకటించారు. ఖాజ్విన్, జంజన్, కారజ్, కాషన్‌లలో ప్రధాన రైల్వే ఆస్తులను ధ్వంసం చేశారు. దాడులకు ముందు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ (ఐడీఎఫ్) ఇరాన్ పౌరులకు ఒక హెచ్చరిక చేసింది. రానున్న 12 గంటల్లో రైళ్లు ఎక్కవద్దని, దేశంలో ఎక్కడా రైలు ప్రయాణం చేయవద్దని, రైల్వే లైన్ల వద్దకు వెళ్లవద్దని, అలా చేస్తే ప్రాణాలు ప్రమాదంలో పడే అవకాశం ఉందని పౌరులను హెచ్చరించింది. దీంతో మష్‌హద్, ఇతర మెట్రోపాలిటిన్ ప్రాంతాల్లో రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఇజ్రాయెల్ హెచ్చరికతో మష్‌హద్‌లో ముందు జాగ్రత్తగా రైళ్ల రాకపోకలను నిలిపివేశారు. మరోవైపు, ఇరాన్‌లోని అల్బోర్జ్ ప్రావిన్స్ లక్ష్యంగా ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడిలో 18 మంది పౌరులు మరణించారు. మరో 24 మంది గాయపడ్డారు. అయితే శత్రువులు దేనిని లక్ష్యంగా చేసుకుని ఈ దాడులు చేశారో తెలియరాలేదని స్థానిక మీడియా తెలిపింది. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌పై, పర్వతాలలోని ఆయుధగారం, నివాస ప్రాంతాలు సహా పలుచోట్ల తీవ్రమైన దాడులు జరిగాయి. అలాగే షిరాజ్‌లోని ఒక ఇరాన్ పెట్రో కెమికల్ స్థావరంపై ఇజ్రాయెల్ దాడి చేసింది. పశ్చిమ ఇరాన్‌లోని ఖొర్రమాబాద్ అంతర్జాతీ య విమానాశ్రయంపై కూడా దాడి జరిగింది.

### సౌదీపై 7 క్షిపణులు ప్రయోగించిన ఇరాన్

సౌదీ అరేబియాపై ఇరాన్ ఏడు బాలిస్టిక్ క్షిపణులు ప్రయోగించింది. ఎనర్జీ సౌకర్యాలపై జరిగిన ఈ దాడిని తాము సమర్థంగా తిప్పికొట్టామని, దీంతో అక్కడ శకలాల వర్షమే కురిసిందని అధికారులు తెలిపారు. ఈ దాడిలో సౌదీ అరేబియా కింగ్‌ఫహద్ కాజ్‌వేను తాత్కాలికంగా మూసివేసింది. కాగా ఇజ్రాయెల్‌లోని టెల్ అవీవ్, ఇలాట్‌ల పైకి కూడా ఇరాన్ క్షిపణులు ప్రయోగించింది. పశ్చిమాసియా యుద్ధం ప్రారంభమైన తర్వాత ఇరాన్‌లో 1,900 మందికి పైగా పౌరులు మరణించారు.

### యుద్ధంవల్ల పశ్చిమాసియాకు 10 వేల విమాన సర్వీసులు రద్దు: కేంద్రం

పైలట్ల 'ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్'ను డీజీసీఏ తాత్కాలికంగా సడలించింది. విమాన కార్యకలాపాలకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూసుకునేందుకే డీజీసీఏ ఈ నిర్ణయం తీసుకుందని ఏవియేషన్ మినిస్ట్రీ వెల్లడించింది.

## పినరయి విజయన్‌కు మోడీ గాడ్ ఫాదర్

(మొదటి పేజీ తరువాయి)



నిలిచింది. మేము మూడింట రెండు వంతుల మెజారిటీతో గెలుపొందబోతున్నాము, మరియు చాంఢీ తరహా పాలనను అందిస్తాము, అని ఆయన కోవలంలో జరిగిన ఒక సమావేశంలో అన్నారు. ఉపాధిపై దృష్టి సారిస్తూ, కేరళ యువత పెద్ద ఎత్తున విదేశాలకు వలస వెళ్లడాన్ని ఆయన ప్రస్తావించారు. రాష్ట్రంలో అవకాశాలు పరిమితంగా ఉండటమే దీనికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. మౌలిక సదుపాయాల కల్పన, ఉద్యోగ నియామకాలు, మరియు కేరళలో స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించడంపై దృష్టి సారిస్తూ, తెలంగ్ణాణలో కనిపించిన అభివృద్ధి నమూనాని మేము పునరావృతం చేస్తాము, అని ఆయన అన్నారు. చర్చలో పాల్గొనడానికి విజయన్ నిరాకరించారన్న వార్తలపై స్పందిస్తూ, తెలంగాణ ఓటర్లు కే చంద్రశేఖర్ రావును ఓడింఛ్చినట్లే, కేరళ కూడా మార్పు కోసమే ఓటు వేస్తుందని రేవంత్ అన్నారు. మేము 67,000 ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాము. 25 లక్షల రైతు కుటుంబాలకు రూ.20,670 కోట్ల రుణాలను మాఫీ చేశాము. నాలుగు లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశాము. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాము, మరియు గ్యాస్ సిలిండర్లను కేవలం రూ.500కే సరఫరా చేస్తున్నాము. మేము ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తున్నాము; విజయన్ తెలంగాణను సందర్శించి, అన్నింటినీ స్వయంగా సరిచూసుకోవచ్చు, అని ఆయన అన్నారు. మంగళవారం కేరళ ముఖ్యమంత్రి విజయన్‌కు రాసిన తన రెండవ లేఖలో, కేరళ విజయాలు గత యూడీఎఫ్ ప్రభుత్వాల పనితీరులోనే పాతుకుపోయాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు మరియు ఎల్‌డీఎఫ్ తమ వంతు సహకారాన్ని వెల్లడించాలని కోరారు. తెలంగాణ ఆర్థిక పనితీరును ఉదహరిస్తూ, 2024-25 సంవత్సరానికి రాష్ట్ర జీఎస్‌డీపీ ₹16.12 లక్షల కోట్లుగా నమోదైందని, జాతీయ సగటు 9.9% కన్నా అధికంగా 10.7% వృద్ధి రేటును నమోదు చేసిందని ఆయన పేర్కొన్నారు.

## పరిగి భూసేకరణం

- బీఆర్ఎస్ నేతల అరెస్టులు అక్రమం
- ప్రభుత్వానివి పిరికిపంద చర్యలు
- భూబాధితులకు మద్దతుగా నిలవడం తప్పా?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 7:



పరిగి భూసేకరణ బాధితులను పరామర్శించేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ నేతల అరెస్టులు, గృహనిర్బంధాలపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలను ఆయన పిరికిపంద చర్యలుగా అభివర్ణించారు. పరిగి నియోజకవర్గంలో తమ భూములను కాపాడుకోవడానికి పోరాడుతున్న రైతులకు మద్దతు తెలపడం నేరమా? అని కేటీఆర్ ప్రశ్నించారు. మాజీ మంత్రులు హరీశ్ రావు, సబితా ఇంద్రా రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మహేశ్ రెడ్డి, నరేందర్ రెడ్డి, వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్ వంటి నేతలను అక్రమంగా నిర్బంధించడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఆయన అన్నారు.రైతుల ఆవేదనను వినాల్సింది పోయి, వారికి మద్దతుగా వస్తున్న విపక్ష నేతలపై ఆంక్షలు విధించడం ద్వారా ప్రభుత్వం తన బలహీనతను బయటపెట్టుకుంటోందని కేటీఆర్ విమర్శించారు. అరెస్టులు, జైళ్లు, అక్రమ కేసులు బీఆర్ఎస్ నాయకులకు కొత్తేమీ కాదు. తెలంగాణ ఉద్యమ కాలం నుండి ఇలాంటి ఎన్నో ఆంక్షలను ఎదుర్కొన్నాం. ఎల్లప్పుడూ ప్రజల పక్షానే నిలబడతాం అని స్పష్టం చేశారు.పరిగిలో ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో రైతుల అనుమతి లేకుండా సాగిస్తున్న బలవంతపు భూసేకరణను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. రైతుల ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ ఎంతటి పోరాటానికైనా సిద్ధమని, బాధితులకు అండగా ఉంటామని చెప్పారు. అక్రమంగా నిర్బంధించిన నేతలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

### హరీశ్ రావు అరెస్ట్...

వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు కోసం ప్రభుత్వం చేపట్టిన భూసేకరణను మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్రంగా వ్యతిరేకించారు. బాధితులను పరామర్శించేందుకు వెళ్తున్న ఆయనను పోలీసులు గృహనిర్బంధం చేయడంతో రాజకీయ వాతావరణం వేడెక్కింది. తనను హౌస్ అరెస్ట్ చేయడంపై హరీశ్ మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదల భూములపై దండయాత్ర చేస్తోందని హరీశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వికారాబాద్, భువనగిరి వంటి ప్రాంతాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు చెందిన అసైన్డ్ భూములను ఇండస్ట్రియల్ పార్కుల పేరుతో లాక్కునేందుకు ప్రభుత్వం నోటిఫికేషన్లు ఇస్తోందని ఆయన విమర్శించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఎస్సీ, ఎస్టీ భూములకు పట్టా భూములతో సమానంగా పరిహారం ఇస్తామని చెప్పిన కాంగ్రెస్, ఇప్పుడు కోటి రూపాయల విలువైన భూమిని రూ. 10-20 లక్షలకే గుంజుకుంటోందని ధ్వజమెత్తారు.శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మహిళలను అరెస్ట్ చేయడం, టెంట్లను పీకేయడం ప్రజాపాలన అనిపించుకోదని, ఇది పేదల పొట్ట కొట్టే భక్షక పాలన అని దుయ్యబట్టారు. ఇండస్ట్రియల్ పార్క్ కోసం భూసేకరణ నోటిఫికేషన్లు ఉపసంహరించుకుని, 22A నిషేధిత జాబితాను రివ్యూ చేసే వరకు రైతుల తరపున బీఆర్ఎస్ పోరాటం ఆపదని స్పష్టం చేశారు.వికారాబాద్ జిల్లాకు సీఎం, స్పీకర్ ప్రాతినిధ్యం వహిస్తున్నా, అది జిల్లాకు శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు తనను అడ్డుకోలేరని, బాధితులను పరామర్శించేందుకు కచ్చితంగా పరిగి వెళ్లి తీరుతానని హరీశ్ రావు హెచ్చరించారు.




## 10 నుంచి భానుడి అసలైన భగభగలు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 7:



రాష్ట్రంలో రానున్న రోజుల్లో ఎండలు దంచనున్నట్లు వాతావరణ నిపుణులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఈనెల 10 నుంచి భానుడి అసలైన భగభగలు ఉంటాయని అంచనా వేస్తున్నారు. కొన్ని జిల్లాల్లో గరిష్ఠంగా 43 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయని పేర్కొంటున్నారు. మరీ ముఖ్యంగా ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాలపై భానుడు ఉగ్రరూపం చూపనున్నాడని.. ఆయా జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.ఎండాకాలం మొదలైన తర్వాత ఆకస్మిక వర్షాలు కురుస్తుండటం చూస్తూనే ఉన్నాం. అదే సమయంలో భానుడి భగభగలు కూడా నమోదు అవుతున్నాయి. వడగండ్ల వానలతోపాటు.. ఎండలు కూడా భారీగానే ఉంటున్నాయి. ఈ క్రమంలోనే పూర్తి స్థాయి వేసవి కాలం.. ఏప్రిల్ 10వ తేదీ నుంచి ప్రారంభం అవుతుందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. గత కొన్ని రోజులుగా అక్కడక్కడా వర్షాలు కురిసి వాతావరణం కాస్త ప్రశాంతంగా ఉన్నప్పటికీ.. ఏప్రిల్ 10వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఎండలు మండిపోనున్నాయని హెచ్చరిస్తున్నారు.రానున్న 10 రోజుల్లో తెలంగాణలో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 డిగ్రీల నుంచి 4 డిగ్రీలు అధికంగా నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని పేర్కొంటున్నారు. ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాలపై భానుడి ప్రతాపం మరింత ఎక్కువగా ఉండనున్నట్లు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఉమ్మడి కరీంనగర్, వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాల్లోని ప్రజలు ఎండల పట్ల అలర్ట్‌గా ఉండాలని వాతావరణ నిపుణులు సూచిస్తున్నారు.మరీ ముఖ్యంగా సింగరేణి ప్రాంతాల్లో ఎండలు భీకరంగా ఉండనున్నాయని పేర్కొంటున్నారు. ఉష్ణోగ్రతలు కూడా 41 డిగ్రీల సెల్సియస్ నుంచి 43 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదు అయ్యే అవకాశాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఇక హైదరాబాద్‌లో కూడా భానుడి ప్రభావం అధికంగానే ఉండనున్నట్లు తెలిపారు. హీట్ ఐలాండ్ ప్రభావంతో హైదరాబాద్‌లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల మార్కును చేరుకోనున్నట్లు అంచనా వేస్తున్నారు.తీవ్రమైన వేడి కారణంగా స్థానికంగా ఏర్పడే అల్పపీడన ద్రోణుల కారణంగా.. అక్కడక్కడా ఉరుములతో కూడిన వడగళ్ల వానలు కూడా కురిసే అవకాశం ఉందని చెబుతున్నారు. అయితే ఆ వర్షాలు కాస్త ఉపశమనాన్ని కలిగిస్తాయని.. భూమిలో వేడి పెరగడం వల్ల వర్షం పడిన తర్వాత మరింత ఉక్కపోత ఎక్కువయ్యే ప్రమాదం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు.మరోవైపు.. ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉరుములు, మెరుపులతో గాలివాన బీభత్సం సృష్టించింది. కామారెడ్డి, ఆసిఫాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో వర్షాలకు రైతులకు చేతికొచ్చిన తీవ్ర నష్టం వాటిల్లింది. మంగళవారం రోజున ఆదిలాబాద్, కొమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలలో అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అంచనా వేసింది.

## రేవంత్.. హద్దులు దాటొద్దు..

(మొదటి పేజీ తరువాయి)

తీసుకొచ్చిందని గుర్తు చేశారు. ఇది స్వాతంత్ర్యం వచ్చిన మొదటి దశాబ్దంలోనే కేరళలో భూస్వామ్య విధానాన్ని అంతం చేసినట్టు చెప్పారు. అయితే నాడు కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఆర్టికల్ 356ను దుర్వినియోగం చేస్తూ అప్రజాస్వామికంగా కేరళ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసినట్టు గుర్తుచేశారు. గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు కేరళ ప్రభుత్వం సమర్పించిన కొచ్చి మెట్రో, విళింజం పోర్ట్ వంటి ప్రధాన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను విపరీతంగా ఆలస్యం చేశారని గుర్తు చేశారు. 1980 దశకంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కేరళకు హామీ ఇచ్చిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఇప్పటికీ అలాగే మిగిలిపోయిందని తెలిపారు. 1993లో 73వ, 74వ రాజ్యాంగ సవరణలు రాకముందే, దశాబ్దాల కిందటే కేరళలోని మొదటి ప్రభుత్వం వికేంద్రీకృత పాలనా నిర్మాణాన్ని రూపొందించిందని చెప్పారు. 1980ల్లో కేరళలోని ఎల్‌డీఎఫ్ ప్రభుత్వ సారథ్యంలో అక్షరాస్యత ఉద్యమం జరిగిందని పేర్కొన్నారు. 1996లో ఎల్‌డీఎఫ్ ప్రభుత్వం పీపుల్స్ ప్లానింగ్ క్యాంపెయిన్‌ను ప్రారంభించి, పంచవర్ష ప్రణాళికలో మూడో వంతు కంటే ఎకువ నిధులను స్థానిక ప్రభుత్వాలకు బదిలీ చేయడం ద్వారా ప్రజాస్వామ్య వికేంద్రీకరణలో విప్లవాత్మక మార్పులు తెచ్చిందని చెప్పారు. 2016, 2021లో అధికారంలోకి వచ్చిన ఎల్‌డీఎఫ్ ప్రభుత్వాలు నవ కేరళ మిషన్స్ ద్వారా సామాజిక వనరుల కల్పనలో ప్రపంచ ప్రమాణాలను నెలకొల్పాయని చెప్పారు. ఆర్ద్రమ్ మిషన్ ద్వారా ప్రజారోగ్య రంగ రూపురేఖలు మార్చారని, పబ్లిక్ ఎడ్యుకేషన్ రెజువనేషన్ మిషన్ ద్వారా 13 వేల కంటే ఎకువ ప్రభుత్వ పాఠశాలలను ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో మెరుగుపరిచామని వివరించారు. ఫలితంగా నీతి ఆయోగ్ కేరళను భారతదేశంలో అత్యంత తకువ అవినీతి ఉన్న రాష్ట్రంగా గుర్తించగా, తెలంగాణ 6వ అత్యంత అవినీతిమయమైన రాష్ట్రంగా పేర్కొన్నదని ఎద్దేవా చేశారు. ఎస్డీజీ ఇండెక్స్‌లో కేరళ 79 పాయింట్లతో మొదటి స్థానంలో ఉండగా, తెలంగాణ 6వ స్థానంలో నిలిచిందన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లోనూ కేరళ మొదటి ర్యాంకును పొందిందని, పెట్టుబడులకు అత్యంత అనుకూలమైన గమ్యస్థానంగా మారుతున్నదని చెప్పారు. 2025 నవంబర్ 1నాటికి దేశంలోనే అత్యంత పేదరికం లేని మొదటి, ఏకైక రాష్ట్రంగా కేరళ నిలిచిందని గుర్తు చేశారు.

## నిమ్స్‌లో లైనాక్ సేవలు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

ప్రతి సంవత్సరం 55 వేల నుంచి 60 వేల కొత్త క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయి, ఇది ఆందోళన కలిగించే విషయం. కాన్సర్ను ప్రారంభ దశలో గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని ప్రజల్లో అవగాహన పెంచుతున్నామని అన్నారు. గ్రామీణ ప్రాంతాలకు కూడా క్యాన్సర్ చికిత్స అందుబాటులోకి తీసుకువచ్చే దిశగా చర్యలు చేపట్టాం. అన్ని జిల్లా కేంద్రాల్లో డే కేర్ క్యాన్సర్ కేంద్రాలను ఏర్పాటు చేసి సేవలను విస్తరిస్తున్నాం. ములుగు, ఆదిలాబాద్ వంటి మారుమూల ప్రాంతాల్లో కూడా కీమోథెరపీ సేవలు అందుబాటులోకి తీసుకువచ్చాం. 46 లక్షల స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం ద్వారా ముందస్తు వ్యాధి నిర్ధారణకు ప్రాధాన్యత ఇస్తున్నాం. ఈరోజు నుంచి నిమ్స్లో మహిళల కేన్సర్ స్క్రీనింగ్ క్యాంపును ప్రారంభించుకున్నాం. మహిళల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని హెచ్పివి టీకా కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్నాం. 14 నుంచి 15 ఏళ్ల బాలికలకు ఉచితంగా HPV టీకా అందిస్తూ గర్భాశయ క్యాన్సర్ నివారణకు కృషి చేస్తున్నాం. ఈరోజు కేన్సర్ను నోటిఫైబుల్ వ్యాధిగా ప్రకటిస్తున్నాం. తద్వారా ప్రతి కేన్సర్ కేసును నమోదు చేసే విధానం తీసుకువస్తున్నాం. క్యాన్సర్ రిజిస్ట్రీ ద్వారా ఖచ్చితమైన డేటాతో మెరుగైన ప్రణాళికలు రూపొందించగలుగుతాం. పేదలకు కూడా అధునాతన చికిత్స అందించే లక్ష్యంతో ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేస్తున్నాం. పాలియేటివ్ కేర్ సేవలను అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులోకి తీసుకువచ్చాం. క్యాన్సర్పై పోరాటం కేవలం ప్రభుత్వ బాధ్యత కాదు, ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని అన్నారు.

## 12 తర్వాత ఇంటర్ రిజల్ట్స్

(మొదటి పేజీ తరువాయి)

దృష్టిలో ఉంచుకుని, ఈసారి ఫలితాల విషయంలో ఇంటర్ బోర్డు అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. ఎలాంటి సాంకేతిక లోపాలు లేదా మార్కుల లెక్కింపులో తప్పులు దొర్లకుండా డబుల్ చెక్ పద్ధతిని అనుసరిస్తున్నారు. ఇప్పటికే ఒకసారి వాల్యూయేషన్ పూర్తయినప్పటికీ, అత్యున్నత ప్రమాణాల కోసం మరోసారి ఫలితాలను పరిశీలిస్తున్నారు. ముఖ్యంగా కేవలం ఒకే ఒక్క పేపర్లో ఫెయిల్ అయిన విద్యార్థుల విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. అటువంటి విద్యార్థుల సమాధాన పత్రాలను మరోసారి రీ-వాల్యూయేషన్ చేయిస్తున్నారు. దీనివల్ల పొరపాట్లు జరిగి విద్యార్థులు నష్టపోకుండా ఉండే అవకాశం ఉంటుంది. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని బోర్డు తీసుకున్న ఈ నిర్ణయంపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.ఫలితాల వెల్లడికి సంబంధించి ప్రభుత్వం నుంచి కూడా గ్రీన్ సిగ్నల్ రావాల్సి ఉంది. వచ్చే వారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి షెడ్యూల్, ఆయన లభ్యత ఆధారంగా ఫలితాల తేదీని అధికారికంగా ఖరారు చేయనున్నారు. సిఎం చేతుల మీదుగా ఫలితాలను విడుదల చేసే అవకాశం ఉంది. ఫలితాలు విడుదలైన వెంటనే విద్యార్థులు టీవీ9 తెలుగు వెబ్ సైట్తో పాటు అధికారిక వెబ్ సైట్లలో తమ మార్కులను చూసుకోవచ్చు. మొత్తానికి స్కాన్ కాపీల అప్ లోడింగ్, డేటా ప్రాసెసింగ్ అంతా వేగంగా జరుగుతుండటంతో, విద్యార్థులు తమ ఫలితాల కోసం సిద్ధంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## తెలంగాణలో వలంటీర్ల వ్యవస్థ

(మొదటి పేజీ తరువాయి)

భూసార ఆరోగ్య వాలంటీర్లు ( సాయిల్ హెల్త్ వాలంటీర్లు )ను నియమించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 30 వేల మంది ఈ సాయిల్ హెల్త్ వాలంటీర్లను నియమిస్తామని.. ఇందులో భాగంగానే తొలి విడతలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిథ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గం నుంచి ఎంపికైన వాలంటీర్లకు ట్రైనింగ్ ప్రారంభించినట్లు తెలిపారు. హైదరాబాద్లోని అంతర్జాతీయ మెట్ట ప్రాంతాల పంటల పరిశోధన సంస్థ (ఇక్రిశాట్), తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ సంయుక్తంగా ఈ వాలంటీర్లకు శిక్షణ ఇస్తోంది ఇక్రిశాట్లో తొలి విడత సాయిల్ వాలంటీర్లకు ట్రైనింగ్ ప్రోగ్రామ్ను ప్రారంభించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.. తెలంగాణలో రైతులు రసాయన ఎరువుల వినియోగం తగ్గించి.. సేంద్రియ ఎరువులను వాడటాన్ని పెంచాలని సూచించారు. భూమి రసాయనాలు లేకుండా ఆరోగ్యంగా ఉంటేనే.. పండించిన పంటలో పౌష్టికాహారం ఉంటుందని స్పష్టం చేశారు. రైతులు జీలుగ, పిల్లిపెసర సహా ఇతర పచ్చిరొట్ట విత్తనాల ద్వారా భూ సారాన్ని పెంచాలని హితవు పలికారు.పంట కోసిన తర్వాత వాటి అవశేషాలను పొలాల్లోనే తగలబెట్టకుండా.. ఎరువులుగా ఉపయోగించాలని రైతులకు మంత్రి తుమ్మల తెలిపారు. భూసార ఆరోగ్య పరిరక్షణను ఒక ఉద్యమంలా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా 30 వేల మంది వాలంటీర్లకు శిక్షణ ఇస్తున్నామని వెల్లడించారు. ప్రతీ రెవెన్యూ గ్రామంలో ముగ్గురు వాలంటీర్ల చొప్పున కేటాయించనున్నట్లు వివరించారు. ఈ సాయిల్ హెల్త్ వాలంటీర్లు.. తమ పరిధిలో ఉన్న రైతులకు భూసారం ఎలా కాపాడాలి.. పంటకు భూమిని ఎలా తయారు చేయాలి అనే దానిపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. రైతులకు తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులను తీసుకువచ్చే నైపుణ్యాలను నేర్పిస్తారు.

సంచిక: 312 వార్త వేదిక సూర్య || హైదరాబాద్ బుధవారం, ఏప్రిల్ 08, 2026 ||



# రైతుల పక్షాన నిలిస్తే అరెస్టులా?

## ప్రభుత్వ వైఖరిపై మణికొండ బి.ఆర్.ఎస్ ధ్వజం

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 07 ( వార్త వేదిక సూర్య ) :

పరిశ్రమల స్థాపన పేరుతో భూములు కోల్పోతున్న వికారాబాద్ జిల్లా పరిగి ప్రాంత రైతులకు మద్దతుగా వెళ్తున్న మాజీ మంత్రులు హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డిలను పోలీసులు అరెస్టు చేయడంపై మణికొండ బి.ఆర్.ఎస్ నాయకులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. మంగళవారం మణికొండలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ తీరును ఎండగట్టారు.రైతుల బాధలను స్వయంగా తెలుసుకోవడానికి వెళ్తున్న ప్రజా ప్రతినిధులను అప్పా జంక్షన్ వద్ద అడ్డుకోవడం, ముందస్తుగా గృహ నిర్బంధాలు చేయడం దారుణమని మండిపడ్డారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపే హక్కును ప్రభుత్వం కాలరాస్తోందని వారు విమర్శించారు. రైతుల సంక్షేమం కోరి వెళ్తున్న వారిని అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు వంటిదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు అండగా నిలబడటమే నేరమన్నట్లుగా పోలీసులు వ్యవహరించడం సమంజసం కాదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ నాయకులు సీతారాం ధూళిపాళ, గుట్టమీది నరేందర్, ఉపేందర్నాథ్ రెడ్డి, అందే లక్ష్మణ్ రావు, రూప రెడ్డి, సుమనళిని, షేక్ ఆరిఫ్, రేఖ, వెంకట్, రవి సాగర్ తదితరులు పాల్గొన్నారు. మాజీ మంత్రులను వెంటనే స్వేచ్ఛగా వదిలిపెట్టి, రైతుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# మేడారం సమ్మక్క-సారలమ్మలను దర్శించుకున్న టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ పార్వతల రాజేందర్

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 07 ( వార్త వేదిక సూర్య ) :





తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధి గాంచిన మేడారం శ్రీ సమ్మక్క-సారక్క దేవస్థానాన్ని టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ పార్వతల రాజేందర్ మంగళవారం కుటుంబ సమేతంగా సందర్శించారు. అనంతరం రాజేందర్ తన కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవార్ల గద్దెల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలందరూ ఆయురా రోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని వనదేవతలను ప్రార్థించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని, ప్రజా క్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం సాగాలని కోరుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు వెల్లువ

సికింద్రాబాద్, ఏప్రిల్ 07(వార్త వేదిక సూర్య)



మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ జన్మదిన సందర్భంగా మంగళవారం ఆయనను తన నివాసంలో పలువురు బిఆర్ఎస్ నేతలు మర్యాద పూర్వకంగా కలసి ఎమ్మెల్యే తో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు హేమ, ప్రసన్న లక్ష్మీ, కంది శైలజ, కరాటే రాజు, రాజ్ సుందర్, రాజేష్, కంది నారాయణ, మేడిశెట్టి బాలాజీ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం





చౌటుప్పల్ ఏప్రిల్ 7 వార్తా వేదిక సూర్య

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని చందన స్కూల్ లో మంగళవారం చౌటుప్పల్ లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా దంత పరీక్ష మరియు చికిత్స శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని చౌటుప్పల్ పురపాలక చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ ప్రారంభించారు. స్కూల్ ప్రిన్సిపాల్ అవ్వారు రామేశ్వరి అధ్యక్షతన నిర్వహించారు. దంత వైద్యుడు డా.పాశం శివకుమార్ దంత పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ పాక చిరంజీవి ప్రసంగించారు. పిల్లల ఆరోగ్యమే దేశ సౌభాగ్యం అని మోగుదాల పావని రమేష్ గౌడ్ అన్నారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం కోసం ఇలాంటి శిబిరాలు ఏర్పాటు చేయాలని జ్ఞానేంద్రియాల ఆరోగ్యం కోసం కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు.మంచి ఆరోగ్య అలవాట్లు పిల్లలకు నేర్పించాలని తెలియజేశారు. కార్యక్రమంలో విశ్రాంత అధ్యాపకుడు నాగభూషణం రిటైర్డ్ సామాజిక ఆరోగ్య అధికారి బడుగు శ్రీరాములు, పూర్వ మండల ప్రాదేశిక నియోజకవర్గం శంకర్, స్కూల్ డైరెక్టర్ అవ్వారు గోవర్ధన్ వందన సమర్పణ చేశారు.

ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం కే స్వప్న పద్మ అర్చన,గీత, జగదీశ్వరి,స్వప్న,లావణ్య, దీప, తేజ, ఉష, సంధ్యారాణి కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సుర్వి వెంకటేష్ గౌడ్ కుటుంబానికి 34 లక్షల చెక్కును అందజేత

చౌటుప్పల్ ఏప్రిల్ 7 వార్తా వేదిక సూర్య

చౌటుప్పల్ మండలంలోని అంకిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన హోంగార్డ్ వెంకటేష్ గౌడ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. హోంగార్డ్ మరణించడంతో యాక్సిస్ బ్యాంకులో బీమా చేశారు. మంగళవారం సుర్వి వెంకటేశం కుటుంబానికి యాక్సిస్ బ్యాంక్ ద్వారా మంజూరైన 34 లక్షల చెక్కును యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ ఆకాంక్ష యాదవ్ చేతిలో మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో యాక్సిస్ బ్యాంక్ చౌటుప్పల్ బ్రాంచ్ మేనేజర్ టి శ్రీనివాస్, ఖమ్మం క్లస్టర్ కొల్లు గోపి కృష్ణ మరియు ఇతర బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.



# పంతంగి గ్రామానికి ఆర్టీసీ బస్సు పునరుద్ధించాలని ఆర్టీసీ రిజనల్ మెనెజర్‌కు వినతి పత్రం



చౌటుప్పల్ ఏప్రిల్ 7 వార్తా వేదిక సూర్య

చౌటుప్పల్ మండలంలోని పంతంగి గ్రామానికి ఆర్టీసీ బస్సు బస్సును పునరుద్ధించాలని ఆ గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ మరియు వార్డు సభ్యులు కలిసి మంగళవారం ఆర్టీసీ మేనేజర్ కు నల్లగొండలో వినతి పత్రం అందజేశారు. వినతిపత్రంలో పంతంగి గ్రామానికి దిల్సుఖ్నగర్ నుండి 555 నం" గల బస్సు సర్వీసును కోనసాగించడం జరుగుతుంది. ఇట్టి బస్సు వలన గ్రామంలో ఉన్న ప్రజలు ఉపాధి ఉద్యోగరీత్యా హైదరాబాదుకు వివిధ గ్రామాలకు వెళ్ళడం జరుగుతుంది. గ్రామంలో ఉన్న విద్యసభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు. మరియు రైతులకు. వ్యాపారస్తులకు ఉపయోగకరంగా ఉన్నది. ఆకారణంగా ఈ బస్సును నిలిపివేయటం వల్ల గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. కావున ప్రజల సౌకార్యార్థం బస్సును పునః ప్రారంభించాలని వారు వినతిపత్రంలో తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఉప సర్పంచ్ సదానందం వార్డు సభ్యులు సప్పిడి లింగారెడ్డి గుండెపురం ప్రతిభ నరేష్ గాడిదల శ్వేత ప్రవీణ్ బండ శేఖర్ బొమ్మని రాజశేఖర్ బాతరాజు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# మణికొండలో 19న భారీ 'హిందూ సమ్మేళనం'

- ఆవిష్కరించిన గోడపత్రిక
- సనాతన ధర్మ పరిరక్షణే లక్ష్యం: నిర్వాహకులు

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 07 ( వార్త వేదిక సూర్య ) :



రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్.ఎస్.ఎస్) శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని, హిందూ సమాజ ఐక్యత మరియు సనాతన ధర్మ పరిరక్షణే ధ్యేయంగా మణికొండలో భారీ "హిందూ సమ్మేళనం" నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. మంగళవారం మణికొండలోని గోల్డెన్ టెంపుల్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను విడుదల చేశారు. ఈ నెల 19వ తేదీ (ఆదివారం) సాయంత్రం 5:00 గంటలకు మణికొండ శ్రీరామ్ నగర్, సెక్రటేరియట్ కాలనీ పరిధిలోని గోల్డెన్ టెంపుల్ వెనుక వైపు గల రోడ్ నంబర్ 10లో ఈ సమ్మేళనం జరగనుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆధ్యాత్మిక విలువల పెంపుదల, భక్తి, సాంస్కృతిక మరియు సామాజిక ఐక్యతపై ప్రముఖుల ఉపన్యాసాలు ఉండనున్నాయి. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. కులమత భేదాలకు అతీతంగా "హిందువులంతా బంధువులమే" అనే ఏకత్వ భావనతో ప్రతి హిందువు ఈ సమ్మేళనంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. మారుతున్న కాలంలో సనాతన ధర్మాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, రాబోయే తరాలకు మన సంస్కృతిని అందించేందుకు ఇలాంటి సమ్మేళనాలు దోహదపడతాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ జన్మదిన వేడుకలు



సికింద్రాబాద్, ఏప్రిల్ 07(వార్త వేదిక సూర్య)

బౌద్ధనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ అధ్వర్యంలో మంగళవారం వారాసిగూడ చౌరస్తా నందు ఘనంగా ప్రజల సంక్షేమం సికింద్రాబాద్ నియోజకవర్గం, ప్రజల అభివృద్దే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తూ ముందుకు సాగుతున్న మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ జన్మదిన వేడుకలు శుభాకాంక్షలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ మాట్లాడుతూ... మరి ఇంకా ఎన్నో ఇలాంటి జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆ యొక్క భగవంతుని ఆశీస్సులు ఎల్లపుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కంది నారాయణ, రాజేష్ , సాయి యాదవ్, పాకసాయి, సచిన్, కన్నా, సంజు, రాము, భారత్, సుజాత, భాగ్యలక్ష్మి, భూలక్ష్మి తదితరులున్నారు



# సామాజిక ద్రోహం.. చలివేంద్రం కుండలు ధ్వంసం!

- శ్రీరామ కాలనీలో గుర్తు తెలియని వ్యక్తుల ఆగడాలు
- నిర్వాహకుడు మసున లక్ష్మణ్ కుమార్ ఆవేదన

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 07 ( వార్త వేదిక సూర్య )

శ్రీరామ కాలనీ పరిధిలోని పద్మశాలి పురం చెరువు సమీపంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంలో మంచినీటి కుండలను గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన ఘటన స్థానికంగా ఆందోళన కలిగించింది.వివరాల్లోకి వెళితే, ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని దాహంతో బాధపడుతున్న ప్రజలకు తాగునీరు అందించేందుకు మసున లక్ష్మణ్ కుమార్ తన స్వచ్ఛందంగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి సేవలందిస్తున్నారు. అయితే, ఏప్రిల్ 7న మధ్యాహ్న సమయంలో ఎవరూ లేని సమయంలో కొందరు గుర్తుతెలియని వ్యక్తులు అక్కడికి చేరుకుని రెండు మంచినీటి కుండలను పగలగొట్టి, ఏర్పాటు చేసిన బ్యానర్‌ను చింపివేశారు. ఈ ఘటనపై స్పందించిన మసున లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, "దాహం తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఇలా ధ్వంసం చేయడం చాలా బాధాకరం. గత కొన్ని రోజులుగా నాలుగు ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు మంచినీరు అందిస్తున్నాం. ఇలాంటి దుశ్చర్యలు సమాజానికి మంచివి కావు" అని ఆవేదన వ్యక్తం చేశారు.

# డాక్టర్ అడికె మహేందర్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోకల శ్రీనివాస్ రెడ్డి

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 07 ( వార్త వేదిక సూర్య )





బీజేపీ సీనియర్ నాయకులు డాక్టర్ అడికె మహేందర్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం బీజేపీ కార్యాలయంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి డాక్టర్ మహేందర్‌ను శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. డివిజన్ నాయకులు హాజరై డాక్టర్ అడికె మహేందర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఐటీ సెల్ ఇన్‌చార్జ్ వెంకటరమణ గుప్తా, కాటెదాన్ డివిజన్ అధ్యక్షులు పాండు యాదవ్, మైలార్దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షులు వినయ్ రెడ్డి, మాజీ అధ్యక్షులు అడికె జనార్ధన్, మన్మోహన్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు పృథ్వీరాజ్ ముదిరాజ్, రామారావు రాథోడ్, శేఖర్, గూడూరు అంజయ్య, బల్ల శ్రీనివాస్ యాదవ్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ పరిరక్షణ దినం: కార్మికుల గళమెత్తింపు

## - డిమాండ్ల సాధనకు పిలుపు



మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 07 ( వార్త వేదిక సూర్య ) :
ఆర్టీసీ సంస్థను, దాని ఆస్తులను పరిరక్షించాలని టీజీఎస్ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం రాజేంద్రనగర్ బస్సు డిపో ముందు ఆర్టీసీ కార్మికులు ఘనంగా ఆర్టీసీ పరిరక్షణ దినం ను నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులు తమ డిమాండ్లతో కూడిన బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరవుతూ నిరసన వ్యక్తం చేశారు. రాజేంద్రనగర్ డిపో కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్. కృష్ణ మాట్లాడు తూ ఆర్టీసీని బలోపేతం చేయడం, సంస్థ ఆస్తులను కాపాడడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు. బస్ భవన్‌లోని ఏ-బ్లాక్‌పై జారీ చేసిన ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని, ఉమ్మడి ఆస్తులపై తీసుకున్న నిర్ణయాలను పారదర్శకంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యుత్ బస్సుల అమలులో ప్రైవేటుకు ప్రాధాన్యత ఇవ్వకుండా ఆర్టీసీకే అవకాశాలు కల్పించాలని సూచించారు. కార్మికులను ఇతర జిల్లాలకు బదిలీ చేయాలన్న ప్రక్రియపై ఆందోళన వ్యక్తం చేస్తూ, ముఖ్యంగా డ్రైవర్లు, మెకానిక్‌ల బదిలీలను తక్షణమే నిలిపివేయాలని కోరారు. ట్రాన్స్‌ఫర్స్, రీ-కేటగిరైజేషన్ చర్యలను నిలిపివేసి, కార్మికులపై పెరుగుతున్న పనిభారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. అత్యవసర పరిస్థితుల్లో సమాచారం ఇచ్చినా డ్యూటీకి రాకపోతే అబ్సెంట్‌గా చూపించి ఆర్థికంగా నష్టపరుస్తున్నారని విమర్శించారు. ప్రతి నెల మస్టర్‌లో కనీసం రెండు సెలవులు మంజూరు చేయాలని, కార్మికులపై జరుగుతున్న వేధింపులను వెంటనే ఆపాలని గట్టిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ కోశాధికారి జి. రవికుమార్, అగ్రయ్య, కమలేష్, కృష్ణ, శ్రీనివాస్, వాజిద్ భ



# ప్రతి డివిజన్‌లో హెల్త్ క్యాంపులు

## -ప్రజారోగ్య రక్షణలో ప్రభుత్వ కృషి

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 07 ( వార్త వేదిక సూర్య ) :
కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో అసంవ్యాప్త వ్యాధులు (ఎన్సిడిఎస్) నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టిన ప్రభుత్వం, ప్రతి డివిజన్‌లో ఉచిత ఆరోగ్య శిబిరాలు నిర్వహించేందుకు నిర్ణయం తీసుకుంది. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం అంజలి గార్డెన్స్ కమ్యూనిటీ హాల్‌లో విస్తృత స్థాయిలో హెల్త్ క్యాంప్ నిర్వహించబడింది. ఈ ఆరోగ్య శిబిరంలో ప్రజలకు ఉచితంగా సాంపిల్ కలెక్షన్, మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధులపై సమగ్ర ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్లు శ్రీదేవి , సంధ్య , ఎ ఎన్ ఎం నర్స్ యాదమ్మ మరియు వైద్య సిబ్బంది ప్రజలకు ఆరోగ్య పరీక్షలు చేసి, అవసరమైన వైద్య సూచనలు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మనికొండ మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణ రెడ్డి హాజరై మాట్లాడుతూ, ప్రజలు తమ ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా ఇటువంటి హెల్త్ క్యాంపులను వినియోగించుకోవాలని సూచించారు. ప్రారంభ దశలోనే వ్యాధులను గుర్తిం చడం ద్వారా భవిష్యత్తులో తీవ్రమైన సమస్యలను నివారించవచ్చని తెలిపారు. అలాగే నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బూదోలు శ్రీరాములు , డైరెక్టర్ ఏర్పుల కుమార్ , నాయకులు శ్రవణ్ , ఘంగాధర్ , హరి తదితరులు హాజరై ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా ప్రజలకు ఆదర్శంగా నిలిచారు. ఈ హెల్త్ క్యాంప్ ప్రధాన లక్ష్యం ప్రజల్లో అసంవ్యాప్త వ్యాధులపై అవగాహన పెంపొందించడం, మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించడం, సమయానికి చికిత్స అందించడం మరియు సమాజంలో ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని ప్రోత్సహించడం.

# మనుషుల ప్రాణాలతో చెలగాటం

## మైలార్దేవ్‌పల్లిలో విషతుల్యమైన 'పోలో రింగ్' తయారీ కేంద్రంపై ఉక్కుపాదం!

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 07 ( వార్త వేదిక సూర్య ) :





లాభాల కక్కుర్తితో సామాన్యుల ప్రాణాలను బలిపీఠంపై పెడుతున్న కేటుగాళ్ల ఆటను మైలార్దేవ్‌పల్లి పోలీసులు, హెచ్‌పాష్ట్ అధికారులు కట్టిపెట్టారు. మైలార్దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గుట్టుచప్పుడు కాకుండా నడుస్తున్న ఒక అక్రమ పోలో రింగ్ తయారీ కేంద్రంపై అధికారులు విరుచుకుపడ్డారు. తింటే ప్రాణాలు పోతాయని తెలిసినా, అత్యంత ప్రమాదకరమైన రసాయనాలతో ఈ ఉత్పత్తులను తయారు చేస్తున్నట్లు తనిఖీల్లో తేలడం గమనార్హం.

ఎటువంటి ప్రమాణాలు లేకుండా, పారిశ్రామిక అవసరాలకు వాడే చెడు పదార్థాలతో ఈ పోలో రింగులను తయారు చేస్తున్నారు. ఈ ఉత్పత్తులను వాడటం వల్ల ప్రజలు తీవ్రమైన అనారోగ్య సమస్యలకు గురయ్యే ప్రమాదం ఉందని అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. గోదాంలో నిల్వ ఉంచిన భారీ సామాగ్రిని అధికారులు స్వాధీనం చేసుకుని, తక్షణమే ఆ కేంద్రాన్ని సీజ్ చేశారు. ఈ అక్రమ దందాకు పాల్పడుతున్న వారిపై కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. అక్రమ వ్యాపారాలు చేసే ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తి లేదు. ఇలాంటి నకిలీ తయారీ కేంద్రాలపై ఉక్కుపాదం మోపుతాం అని అధికారులు ఈ సందర్భంగా హెచ్చరించారు. ప్రస్తుతం ఈ కేసుపై లోతైన దర్యాప్తు కొనసాగుతోంది.

# కష్టాల్లో ఉన్న కుటుంబానికి ప్రభుత్వ సహాయం

## - ఆశలు నింపిన చర్య
## - పీయూష్ సింగ్ ప్రాణరక్షణకు సీఎం ఆర్ఎఫ్ ద్వారా రూ.5 లక్షల ఎల్‌ఓసీ
## - ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ చొరవ




మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 07 ( వార్త వేదిక సూర్య ) :
మణికొండ డివిజన్‌లోని మణికొండ క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్న గోపాల్ సింగ్ లోధా కుమారుడు పీయూష్ సింగ్ (10) న్యూరో సమస్యతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. బాలుడికి శస్త్రచికిత్స కోసం సుమారు రూ.5 లక్షలు ఖర్చవుతుందని వైద్యులు సూచించారు. ఆర్థికంగా బలహీన పరిస్థితుల్లో ఉన్న కుటుంబం సహాయం కోసం మణికొండ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొండకల్లా రామకృష్ణ రెడ్డిని సంప్రదించింది. ఈ విషయాన్ని ఆయన ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా రూ.5 లక్షల ఎల్‌ఓసీ మంజూరు చేయించారు. ఈ సందర్భంగా రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ, ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ నిరుపేదల వైద్య అవసరాలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, సీఎం ఆర్ఎఫ్ ద్వారా సహాయం అందిస్తూ పేద ప్రజలకు అండగా నిలుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బుదోలు శ్రీరాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్, నాయకులు శ్రవణ్ కుమార్, గంగాధర్ హరి పాల్గొన్నారు.

# ఉప్పరపల్లిలో బీజేపీ జెండా ఆవిష్కరణ





## -- భారీగా కాంగ్రెస్ నేతల చేరిక



మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 07 ( వార్త వేదిక సూర్య )
రాజేంద్రనగర్ నియోజకవర్గం హైదర్గూడ డివిజన్ పరిధిలోని ఉప్పరపల్లిలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్. రాంచంద్రం రావు మరియు కొండా విశ్వేశ్వర్ రెడ్డి హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బొక్క బాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పరపల్లి ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వారి అనుచరులు పెద్ద ఎత్తున భారతీయ జనతా పార్టీ లో చేరడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. సభలో రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు మాట్లాడుతూ, నరేంద్ర మోడీ నాయకత్వంలో యువత బీజేపీ వైపు ఆకర్షితులవుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి యువశక్తి కీలకమని, నాయకులు యువతను సమర్థంగా వినియోగించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా ఉప్పరపల్లి ప్రాంతంలో బీజేపీ బలోపేతానికి మరింత ఊపందినట్లు స్థానిక నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలుగుచెరువు నరేందర్ బీజేపీలో చేరగా, ఆయనతో పాటు రాకేష్ లింగాల, పీట్ల రవీందర్, కిరణ్ ఆదిరాల, ఆదిరాల రాజ్ కుమార్, అమీర్‌పేట్ మధు, పీట్ల మహేష్, రాజేష్ పేట, తరుణ్ మద్యపాగా, మనోజ్ ఆదిరాల, మనోజ్ సన్న, కొల్లిపాక సాయి, శివ ఈదులకంటి, సాయి రాజ్ దర్గా, విశాల్ ఆదిరాల, నాగేంద్ర (బాబీ), లక్ష్మణ్ తమ్మిశెట్టి, రాము తమ్మిశెట్టి, సిద్దు కొయడ, మనోజ్ (బన్నీ), విజయ్ పేట, చంద్రకాంత్ తదితరులు పార్టీలో చేరారు.

# ఏసీబీ వలలో అగ్రికల్చర్ యూనివర్సిటీ అసోసియేట్ డీన్

## లక్ష రూపాయలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా చిక్కిన మంతటి గోవర్ధన్
## ఎల్బీనగర్ లోని నివాసంలో కొనసాగుతున్న సోదాలు



మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 07 ( వార్త వేదిక సూర్య ) :
అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు మరో అవినీతి తిమింగలాన్ని పట్టుకున్నారు. రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయంలో అసోసియేట్ డీన్ గా పనిచేస్తున్న మంతటి గోవర్ధన్ లక్ష రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు అడ్డంగా దొరికిపోయారు. ఫెర్టిలైజర్ (ఎరువుల) లైసెన్స్ ఇప్పించాలనే సాకుతో గోవర్ధన్ ఒక వ్యక్తి నుండి లక్ష రూపాయలు డిమాండ్ చేశారు. బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో, వారు పక్కా ప్రణాళికతో పట్టుబట్టారు. మంగళవారం రాజేంద్రనగర్ లోని తన కార్యాలయంలో బాధితుడి నుండి నగదు తీసుకుంటుండగా ఏసీబీ డీఎస్పీ గంగసని శ్రీధర్ నేతృత్వంలోని బృందం ఆయనను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుంది. గోవర్ధన్ పట్టుబడిన వెంటనే అధికారులు ఆయనను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. అటు రాజేంద్రనగర్ లోని కార్యాలయంతో పాటు, ఇటు ఎల్బీనగర్ లోని ఆయన నివాసంలోనూ ఏసీబీ బృందాలు ఏకకాలంలో సోదాలు నిర్వహిస్తున్నాయి. ఇంట్లో ఉన్న కీలక పత్రాలను, ఆస్తుల వివరాలను అధికారులు పరిశీలిస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో లైసెన్సుల పేరిట సామాన్యులను వేధించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ తెలిపారు. గోవర్ధన్ పై కేసు నమోదు చేసి, తదుపరి విచారణ నిమిత్తం రిమాండ్ కు తరలించనున్నట్లు సమాచారం. ఈ దాడితో యూనివర్సిటీ వర్గాల్లో ఒక్కసారిగా కలకలం రేగింది.



# రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావును మర్యాదపూర్వకంగా కలిసిన తోకల శ్రీనివాస్ రెడ్డి

మైలర్ దేవ్ పల్లి,ఏప్రిల్ 07 ( వార్త వేదిక సూర్య ) :
భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తనపై విశ్వాసం ఉంచి కీలక బాధ్యతలు అప్పగించినందుకు ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ తెలంగాణలో బీజేపీని బూత్ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయడానికి అహర్నిశలు శ్రమిస్తానని స్పష్టం చేశారు. 2028 సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణలో భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తీసుకురావడం లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే దేశ ప్రధాని నరేంద్ర మోదీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన పేద ప్రజలకు చేరవేసి, ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరేలా కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

# తెలంగాణ ఉద్యోగ ఐక్య కార్యాచరణ సమితి విస్తృత కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న టియుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, టిజిఈజెఎసి రామినేని వెంకటేశ్వర్లు(ఆర్.వి)

సికింద్రాబాద్, ఏప్రిల్ 07(వార్త వేదిక సూర్య)



తెలంగాణ ఉద్యోగ ఐక్య కార్యాచరణ సమితి విస్తృత కార్యవర్గ సమావేశం రెవెన్యూ భవన్, మూసారాంబాగ్ నందు నిర్వహించడం జరిగింది.

ఈ సమావేశం లో తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రామినేని వెంకటేశ్వర్లు(ఆర్.వి) మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్ లు ఆరిగోసలు పడుతున్నారనీ వెంటనే పీఆర్సీని ప్రకటించాలని డిమాండ్ చేశారు,

317 బాధితులుకు మీరు ఇచ్చిన హామీ ప్రకారమే వారి సొంత జిల్లాలకు బదిలీ చెయ్యాలి అదే విధంగా సిపిఎస్ ఉద్యోగుల గత డీఏలకు సంబంధించిన ఏరియర్స్ విడతల వారిగా ప్రకటించిన బిల్లులు ఈ కుబేర్ లోకి చేరుతున్నాయి కానీ తక్కువ మొత్తాలు కూడా విడుదల కాలేదని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఉద్యోగ జేఏసి ఇచ్చిన కార్యక్రమానికి సంఘం తరుపున సంపూర్ణ మద్దతు ప్రకటిస్తామని తెలిపారు. తేది: 17/04/2026, నాడు తెలంగాణ రాష్ట్రం మొత్తంలో అన్ని పాఠశాలల్లో,

ప్రభుత్వ ఆఫీస్ లలో లంచ్ ఔర్ డెమాన్స్ట్రేషన్ నిర్వహించటం అదే విధంగా తేది: 05/05/2026 నాడు అన్ని జిల్లా కేంద్రాలలో నిరహార దీక్షలు నిర్వహించటం మొదలగు కార్యక్రమాలకు తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ తరపున పై కార్యక్రమాలలో పాల్గోని విజయవంతం చేయాలని కోరడమైనది.

సంచిక: 312 వార్త వేదిక సూర్య హైదరాబాద్ బుధవారం, ఏప్రిల్ 08, 2026



# "సన్ రైజ్ కోచింగ్ సెంటర్" ని ప్రారంభించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ ఏప్రిల్ 7 ( వార్త వేదిక సూర్య ):-



దేవరకొండ పట్టణం డిండి రోడ్డు పాత కవిత కాలేజ్ భవనంలో నూతనంగా ఏర్పాటుచేసిన సన్ రైజ్ కోచింగ్ సెంటర్ ని ప్రారంభిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవరకొండ ప్రాంతంలోని విద్యార్థులకు ఇంత మంచి సౌకర్యం కలిగిస్తున్న కోచింగ్ సెంటర్ యాజమాన్యానికి ధన్యవాదాలు, శుభాకాంక్షలు తెలుపుతూ ఈ యొక్క కోచింగ్ సెంటర్లో

1. నవోదయ విద్యాలయం
2. స్టేట్ సైనిక్ స్కూల్
3. ఆల్ ఇండియా సైనిక్ స్కూల్
4. రాష్ట్రీయ మిలిటరీ స్కూల్
5. గురుకుల పాఠశాల
6. ఏకలవ్య పాఠశాల

వంటి పోటీ పరీక్షలకు రెసిడెన్షియల్ / సెమీ రెసిడెన్షియల్ / డే స్కాలర్ సౌకర్యాలతో, నవోదయ పూర్వ విద్యార్థులచే నిర్వహిస్తున్నటువంటి ఈ యొక్క అవకాశాన్ని దేవరకొండ ప్రాంత ప్రజలు మరియు పరిసర ప్రాంత ప్రజలు అందరూ వినియోగించుకోవాలని కోరారు

ఈ కార్యక్రమంలో నేరేడుగొమ్ము మండల అధ్యక్షుడు లోకసాని కృష్ణయ్య, మాజీ జెడ్పిటిసి నేనావత్ బాలు, మాజీ ఎంపిటిసి గడ్డం వెంకటయ్య మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి : సిఐటియు

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 7 (వార్తా వేదిక సూర్య )



కార్మిక హక్కుల రక్షణ కోసం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య, సహాయ కార్యదర్శి అవుట రవీందర్ పిలుపునిచ్చారు. మంగళవారం నల్గొండ పట్టణం లోని 18 ,19, 35 డివిజన్ లలో వేరువేరుగా సిఐటియు డివిజన్ సమన్వయ కమిటీల సమావేశాలు జరిపి కమిటీలు ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్మిక వర్గం వెట్టి చాకిరి విముక్తి కోసం, కార్మికులకు కనీస హక్కులు ఉండాలని సాగించిన వీరోచిత పోరాటం ద్వారా కార్మిక వర్గానికి కొన్ని హక్కులు వచ్చాయని, ఆ పోరాటంలో ఎంతో మంది రక్తం చిందించి ప్రాణాలర్పించడం ద్వారానే కార్మిక హక్కులు వచ్చాయని అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గం పోరాడి ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను పెట్టుబడిదారులకు, వ్యాపారవేత్తలకు అనుకూలంగా కార్మిక వర్గాన్ని మళ్లీ బానిసత్వంలోకి నెట్టే విధంగా కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చి కార్మిక హక్కులను హరిస్తుందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ఇచ్చినటువంటి వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత మరియు ఇతర హామీలను అమలు చేయకుండా కార్మిక వర్గానికి నష్టం చేసే విధానాలను రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ" కార్మిక వర్గం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. 18 వ డివిజన్ కన్వీనర్ పి సరిత,కో కన్వీనర్ చంద్రకళ,19 వ డివిజన్ కన్వీనర్ కొండేటి అంజయ్య కో కన్వీనర్ మొగుదాల రేణుక, 35వ డివిజన్ కన్వీనర్ కుకుడాల విజయలక్ష్మి కో కన్వీనర్ భీమని వెంకటస్వామి లను ఎంపిక చేయడం జరిగింది. వేరువేరు గా జరిగిన ఈ సమావేశాలలో పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు గంజి నాగరాజు, కే సునంద, అనురాధ, కల్పన, పద్మ శ్రీ జానీ, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రు భౌతిక కాయనికి నివాళి అర్పించిన ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ ఏప్రిల్ 7 ( వార్త వేదిక సూర్య ):-



డిండి మండలంలోని హాజ్య తండా గ్రామ పంచాయతీ పరిధిలోని జాల్ తండా కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్మ నాయక్ తండ్రి రాత్లావత్ చంద్రు నాయక్ మరణించిన విషయం తెలుసుకొని నేడు వారి స్వగృహంలో చంద్రు నాయక్ భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళి అర్పించి, బాధిత కుటుంబానికి పరామర్శించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ వారితో పాటు మండల పార్టీ అధ్యక్షులు రాజేష్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు, నాయకులు కుర్మా రెడ్డి,మాజీ జడ్పీటీసీ హరి నాయక్,సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ప్రజానాట్యమండలి నల్లగొండ జిల్లా 8 వ మహాసభలు

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 7 (వార్తా వేదిక సూర్య )

ప్రజానాట్యమండలి నల్లగొండ జిల్లా 8వ మహాసభల సందర్భంగా గడియారం సెంటర్ నుండి టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయం వరకు కళాకారులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ప్రజానాట్యమండలి కళాకారులు ఉత్సాహంగా పాల్గొని సాంస్కృతిక ప్రదర్శనలు అందించారు. అనంతరం టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో మహాసభలు జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి ఆధ్వర్యంలో, జిల్లా కార్యదర్శులు వర్గ సభ్యులు ఆమనగంటి ఐలయ్య, చింతల విజయ అధ్యక్షతన నిర్వహించబడ్డాయి. ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్ట నరసింహ హాజరై మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ, "ప్రజానాట్యమండలి కళ కోసం కాదు, కళ ప్రగతి కోసం అనే నినాదంతో దశాబ్దాలుగా ప్రజా చైతన్యానికి అంకితమై పని చేస్తోంది. వీధి నాటకాలను పోరాట ఆయుధంగా మలుచుకొని ప్రజలలో చైతన్యం నింపుతోంది" అని పేర్కొన్నారు. సామాజిక మార్పు కోసం చైతన్యం అత్యంత అవసరమని, అదే పురోగమనానికి మార్గమని తెలిపారు. ప్రజానాట్యమండలి 82 సంవత్సరాలుగా ప్రజల జీవితంలో విడదీయరాని భాగంగా నిలిచి, ప్రజా శ్రామిక వర్గాల ఆవేదనలను కళారూపాల్లో ప్రతిబింబిస్తోందని అన్నారు. ప్రపంచీకరణ ప్రభావంతో జానపద కళలు క్షీణిస్తున్నాయని, మానవ సంబంధాలు దెబ్బతింటున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ సాయుధ పోరాట వారసత్వాన్ని కలిగిన నల్లగొండ జిల్లాలో ఈ మహాసభలు జరగడం గర్వకారణమని తెలిపారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో వృత్తి, జానపద కళాకారులకు ప్రభుత్వ పథకాలు పూర్తిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. సారథి కళాకారుల మాదిరిగా జానపద కళాకారులకు పెన్షన్లు, ఉద్యోగాలు కల్పించాలని కోరారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారెంటీలను అమలు చేయాలని, ఇళ్ల స్థలాలు, బస్ పాసులు, రైలు పాసులు అందించాలని ఆయన అన్నారు. నల్లగొండ పట్టణంలో హైదరాబాద్ రవీంద్రభారతి తరహాలో మినీ రవీంద్రభారతి ఏర్పాటు చేయాలని కూడా కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర ఆఫీస్ బేరర్లు అవ్వారి గోవర్ధన్, ఎం.జె. వినోద్ కుమార్, జిల్లా ఆఫీస్ బేరర్లు మాద సైదులు, పుట్టల సైదులు, పల్లె ప్రసాద్, బట్టు రామచంద్రం, దుబ్బ రామచంద్రం, జిల్లా కమిటీ సభ్యులు చిలుకూరు బిక్షం, ఏర్పుల కవిత, గోగు



అంజయ్య, అమలాపురం సుమలత, పోలేని నరేష్, దండు శంకర్, దండు సాయి, పగిల్ల యాదయ్య, రమణ, జిట్ట స్వామి, వంగూరి శ్రీశైలం, అరుణ జ్యోతి, యాదమ్మ, సుశీల, కౌసల్య, రావులమ్మ, వెంకటమ్మ, పద్మ, యశోద తదితరులు పాల్గొన్నారు.



# పూలే-అంబేడ్కర్ జన జాతరను జయప్రదం చేయండి



## పాలడుగు నాగార్జున, కేవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిలుపు

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 7 (వార్తా వేదిక సూర్య )

ఏప్రిల్ మాసంలో మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా ఏప్రిల్ 19న నిర్వహించనున్న పూలే -- అంబేడ్కర్ జన జాతరను జయప్రదం చేయాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవిపిఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున పిలుపునిచ్చారు. స్థానిక దొడ్డి కొమరయ్య భవనంలో పూలే--అంబేడ్కర్ జన జాతర కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహనీయుల ఆశయ సాధన కోసం కేవిపిఎస్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.

కుల వివక్ష, అంటరానితనం నిర్మూలించి, మనుషులంతా సమానమనే భావనను పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. కులం, మతం ఆధారంగా సమాజాన్ని విభజించడం సరికాదని స్పష్టం చేశారు. దళితుల సమగ్ర అభివృద్ధి కోసం కేవిపిఎస్ అనేక ఉద్యమాలు నిర్వహించిందని, జస్టిస్ పున్నయ్య కమిషన్, ఎస్సీ--ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం అమలు, స్మశానవాటికల భూముల కేటాయింపు వంటి అంశాలలో విజయాలు సాధించిందని తెలిపారు. ఇంకా ఆయన ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన

దళిత నిరుద్యోగుల కోసం ఎస్సీ స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేయాలి. ప్రతి గ్రామంలో కమ్యూనిటీ హాల్స్ నిర్మించాలి.

దాడుల బాధితులకు ఇవ్వాల్సిన పరిహారం వెంటనే చెల్లించాలి. సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ బిల్లులను ప్రతి నెల గ్రీన్ ఛానల్ ద్వారా విడుదల చేయాలి

హాస్టల్‌లకు పక్కా భవనాలు నిర్మించాలిఈ సమస్యల సాధన కోసం భవిష్యత్తులో ఉద్యమాలు కొనసాగిస్తామని తెలిపారు. పూలే--అంబేడ్కర్ ఆశయాల సాధన కోసం ఏప్రిల్ 19న నల్లగొండ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవనంలో ఉదయం 11 గంటలకు ఆట--పాట--మాట కార్యక్రమాలతో జన జాతర నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను, రాష్ట్ర కమిటీ సభ్యుడు రెమిడాల పరుషరాములు, జిల్లా సహాయ కార్యదర్శులు గాదె నరసింహ, బొల్లు రవీందర్, శ్రీరాములు, వెంకన్న, మణికుమార్, సైదులు, బాలస్వామి, సంజీవ, రమేష్, నరసింహ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 2025 ఎస్.ఎస్.సి. స్పాట్ మూల్యాంకన రెమ్యూనరేషన్ తక్షణమే చెల్లించాలి




## టి.టి.జె.ఏ. సి , యు.ఎస్. పి. సి, జె.ఎ.సి.టి.ఒ నల్లగొండ

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 7 (వార్తా వేదిక సూర్య )

నల్లగొండ జిల్లా కేంద్రంలో గల లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ లో నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్షల మూల్యాంకన కేంద్రంలో టి.టి.జె.ఏ. సి , యు.ఎస్. పి. సి, జె.ఎ.సి.టి.ఒ నల్లగొండ జిల్లా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. గత సంవత్సరం 2025 మార్చి లో నిర్వహించిన ఎస్.ఎస్.సి. స్పాట్ మూల్యాంకనం లో పాల్గొన్న ఉపాధ్యాయులకు పారితోషికం ఇంతవరకు ఇవ్వాలని, అలాగే తెలంగాణ ప్రభుత్వం 2024 అక్టోబర్ లో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన లో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు పారితోషికం చెల్లించాలని, పలు మార్లు ప్రాతినిధ్యాలు చేసినప్పటికీ ప్రభుత్వం ఇప్పటివరకు చెల్లించకపోవడం వల్ల ఉపాధ్యాయులు అసంతృప్తితో ఉన్నారు. 10 వ తరగతి మూల్యాంకన విధులకు చెల్లించే పారితోషికం గత 7 సంవత్సరాలుగా పెంచలేదు. ఇంటర్మీడియట్ పేపర్ వాల్యుయేషన్ ఇప్పటికే రెండుసార్లు పెంచినప్పటికీ ఎస్.ఎస్.సి. స్పాట్ రేట్లు 7 సంవత్సరాల నుంచి అదే రెమ్యూనరేషన్ కొనసాగిస్తున్నారు. ఎస్.ఎస్.సి. స్పాట్ రేట్లు కనీసం 50% పెంచాలని, ఈ సంవత్సరం స్పాట్ విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు మూల్యాంకనం పూర్తి కాగానే మూల్యాంకన చివరి రోజునే పారితోషికం చెల్లించాలని డిమాండ్ చేసారు. మంగళవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ఎస్.ఎస్.సి. స్పాట్ మూల్యాంకన కేంద్రం లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాల వద్ద టి.టి.జె.ఏ. సి , యు.ఎస్. పి. సి, జె.ఎ.సి.టి.ఒ ఉపాధ్యాయ జె.ఎ.సి. సంఘాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన అనంతరం స్పాట్ క్యాంపు అధికారికి వినతిపత్రం అందజేశారు. పదవ తరగతి మూల్యాంకన మరియు కుల గణన పారితోషికం చెల్లించుటకు తగు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో తదుపరి భవిష్యత్తు కార్యక్రమాలు మేము నిర్వహిస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు నుండి కాలం నారాయణరెడ్డి, మేకల జాన్ రెడ్డి, సత్తయ్యలు, టీఎస్ యుటిఎఫ్ నుండి పెరుమాళ్ళ వెంకటేశం, ఎడ్ల సైదులు, నర్రా శేఖర్ రెడ్డి , అరుణ, గేర నరసింహ, నలపరాజు వెంకన్న పద్మ, మమత, శ్యాం, రవీందర్, డిటిఎఫ్ నుండి వెంకటేశ్వర్లు వెంకులు ఏడుకొండలు, ఎస్ టి యు టి ఎస్ నుండి భాను ప్రకాష్ టిఆర్టిఎఫ్ నుండి జనార్ధన్ పండిత పరిషత్ నుండి ఎం.డి యూసీ ఫొద్దీన్, టి.టి.జె.ఏ. సి , యు.ఎస్. పి. సి, జె.ఎ.సి.టి.ఒ జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.



# సమసమాజ స్థాపన కోసం నిరంతరం పోరాటం చేసే పార్టీ సిపిఐ పల్లా నరసింహ రెడ్డి

దేవరకొండ ఏప్రిల్ 7 ( వార్త వేదిక సూర్య ):-

సమాజంలో అంతరాలు లేని సమ సమాజ నిర్మాణమే ధ్యేయంగా పనిచేసే ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అని భారత దేశంలో 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న విప్లవకర పార్టీ సిపిఐ మాత్రమే అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహ రెడ్డి అని ఆయన అన్నారు కొండమల్లేపల్లి మండల కేంద్రంలో మంగళవారం నాడు ఇంటింటికి సిపిఐ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ సమాజంలో మనుషుల మధ్య విభజన రేఖలు గీసి కులం మతం ప్రాంతం అనే తేడాతో విభజనలు చేస్తున్నారని ఇది మానవ సమాజానికి మంచిది కాదని సిపిఐ ఎప్పుడు పేద ప్రజల పక్షాన పోరాటం చేస్తుందని సమాజంలో ప్రజల పట్ల ఉన్న వివక్షత పోవాలని మనుషులంతా సమానమని పేద ప్రజలకు న్యాయమైన సమాన హక్కులు కావాలని ముందుండి పోరాటం చేసే భారత కమ్యూనిస్టు పార్టీ పేద ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేసే పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని 100 వసంతాలు పూర్తిచేసుకుని మహా ఉద్యమం చేసిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని ఆయన అన్నారు ఉన్నతమైన వ్యవస్థ రావాలని ఆయన పిలుపునిచ్చారు దశాబ్దాలుగా గ్రామాల్లో పట్టణాల్లో పేరుకుపోయిన ప్రజా సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని పోరాటం చేస్తుంది సిపిఐ అని ఆయన గుర్తు చేశారు .దేశ స్వాతంత్ర ఉద్యమం నుంచి మొదలుకొని తెలంగాణ సాయుధ పోరాటంలో ఐదు వేల మంది అమరవీరుల ప్రాణాలు తర్పణ ఇచ్చిన ఘన చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ అన్నారు. ప్రజల మధ్య పని చేసే సిపిఐ పార్టీని బలపరిచి ముందుకు నడిపించాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు . కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం యుద్ధాన్ని అడ్డుపెట్టుకొని నిత్యవసర సరకుల ధరల పెంచుతున్న నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని చేయని యెడల ప్రజల పక్షాన ముందుండి పోరాటం చేస్తామని ఆయన అన్నారు హామీలు అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర రెడ్డి సహాయ కార్యదర్శి పెరకేటి వెంకటాచారి, జిల్లా కౌన్సిల్ సభ్యులు డి.సుదర్శన్ రెడ్డి వల్లమల ఆంజనేయులు మండల నాయకులు సొమ్లా నాయక్, కల్లు చరణ్ రెడ్డి పి శ్రీనివాస్,పి వీరస్వామి, యాదయ్య తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు



## ప్రస్తుత పోటీ ప్రపంచంలో పోటీని ఎదుర్కొనేందుకు విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం అవసరం

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 7 (వార్తా వేదిక సూర్య )

ప్రస్తుత పోటీ ప్రపంచంలో పోటీని ఎదుర్కొనేందుకు విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం అవసరమని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు.మంగళవారం అయన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ,జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ లతో కలిసి నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలం బైరవుని బండ, పేర్క కొండారం గ్రామాలలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ముందుగా పేర్క కొండారం గ్రామంలో పార్లమెంట్ సభ్యులు, జిల్లా కలెక్టర్లు 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డును , 7 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ఎస్ సి కమ్యూనిటీ హాల్ ను, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 4 లక్షల రూపాయల వ్యయంతో ఆధునికరించిన కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించారు. అనంతరం జిల్లా పరిషత్తు హైస్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థులు పోటీని తట్టుకొని నిలబడేందుకు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని సంపాదించాలని, విద్యార్థులకు తలెత్తే సందేహాలను ఉపాధ్యాయుల ద్వారా అలాగే గూగుల్ ద్వారా నివృత్తి చేసుకోవాలని , అందుకు కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.గ్రామస్థాయిలో ప్రజాప్రతినిధులు ప్రజలకు అవసరమైన పనులను చేసేందుకు కృషి చేయాలని, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు పేదవారికి అందేలా చూడాలని కోరారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలు జోడెడ్ల లాంటివని, వాటి ఫలితాలు నిరుపేదలకు అందినప్పుడే అవి సద్వినియోగం అవుతాయని అన్నారు .ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా వివిధ అభివృద్ధి ,సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతున్నదని, వాటన్నిటిని ఉపయోగించుకోవాలని కోరారు. బాలవికాస్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు కంప్యూటర్లు అందించడం అభినందనీయమని అన్నారు. రాబోయే రోజుల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రానున్నందున, విద్యార్థులు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని మరింత పెంపొందించుకోవాలని, ప్రపంచాన్ని జయించే విధంగా ప్రపంచం వైపు అడుగులు వేయాలని కోరారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, నల్గొండ ఆర్ డి ఓ వై. అశోక్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఈ ఈ గిరిధర్ ,సర్పంచ్ నాగలక్ష్మి ,ఎంఈఓ ,మార్కెట్ కమిటీ చైర్మన్ ,తహసిల్దార్, ఎంపీడీవో ,తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## ప్రపంచ శాంతి కోసం ట్రంప్ యుద్ధానికి బ్రేక్ వేయాలి

**అమెరికా దురాక్రమణకు వ్యతిరేకంగా**

**నల్లగొండలో శాంతి ర్యాలీ**

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 7 (వార్తా వేదిక సూర్య )




ప్రపంచ దేశాలపై ఆధిపత్యమే లక్ష్యంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై తలపెట్టిన యుద్ధాన్ని తక్షణమే నిలిపివేయాలని అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం (ఏఐపీఎస్ఓ) నాయకులు డిమాండ్ చేశారు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ దేశాల దురాక్రమణ దాడులను ఖండిస్తూ ఏఐపీఎస్ఓ ఆధ్వర్యంలో స్థానిక గడియారం సెంటర్‌లో శాంతి ఉద్యమ ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా శాంతి సంఘం జిల్లా అధ్యక్షులు కట్ట వెంకట్ రెడ్డి, అనంతుల శంకరయ్య, జిల్లా సమన్వయ ప్రధాన కార్యదర్శి జిల్లా యాదయ్య, గుర్రం వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, అమెరికా సామ్రాజ్యవాద అహంకారంతో ప్రపంచాన్ని తన ఆధీనంలోకి తెచ్చుకోవాలని చూస్తోందని విమర్శించారు. ప్రస్తుతం జరుగుతున్న యుద్ధం కేవలం ఇరాన్‌పైనే కాకుండా, గతంలో పాలస్తీనా, చిలీ, లిబియా వంటి దేశాలపై కూడా దాడులు చేసి అక్కడి నాయకులను హత్య చేసిన దారుణ చరిత్ర అమెరికాకు ఉందని పేర్కొన్నారు.

యుద్ధాల ప్రభావంతో పెట్రోల్, గ్యాస్‌తో పాటు అన్ని నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి సాధారణ ప్రజల జీవితం దుర్భరంగా మారుతోందని తెలిపారు. ఇప్పటికే ట్రంప్ విధించిన ఏకపక్ష సుంకాల ప్రభావంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నదని, మరో ఆర్థిక మాంద్యం ముంగిట్లో ఉందని అన్నారు. ప్రపంచ శాంతి కోసం ట్రంప్ యుద్ధాన్ని వెంటనే ఆపాలని, ఈ దిశగా భారత ప్రధాని అమెరికాపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు.

ఈ ర్యాలీకి మద్దతుగా సిపిఐ సీనియర్ నాయకులు మల్లేపల్లి ఆదిరెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి లోడంగి శ్రవణ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు దేప నరేందర్ రెడ్డి, నేషనల్ షరీఫుద్దీన్, బీఆర్ఎస్ నాయకులు చీర పంకాజ్ యాదవ్, జమాల్ ఖాద్రి, సిపిఎం నాయకులు పి. నర్సి రెడ్డి, నల్పరాజు సైదులు, ఎంఐఎం నాయకులు రజియుద్దీన్, ముస్లిం మత పెద్ద మౌలానా యాసర్, పాదర్ అలెగ్జాండర్, లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ రేపల మదన్ మోహన్, రేఖల భద్రాద్రి, పబ్బు వీరస్వామి, ముంతాజ్ అలీ సంఘీభావం తెలిపారు. శాంతి సంఘం నాయకులు పసల శౌరయ్య, కట్ట అనంత రెడ్డి, బుక్క ఈశ్వరయ్య, ముళ్ల ముత్యాలు, పి. బ్రహ్మచారి, సి. హెచ్. సుధాకర్ రెడ్డి, ఇదురు సాగర్, లెనిన్, కర్నాటి వెంకటేష్,నిమ్మల భీమర్జున్ రెడ్డి దశరథ తదితరులు పాల్గొన్నారు.

# డిండి, ఎస్ ఎల్ బి సి ప్రాజెక్ట్ ద్వారా రైతులకు సాగునీరు



### 2028 జూన్ నాటికి ఎస్ ఎల్ బి సి ప్రాజెక్ట్ పనులు పూర్తి చేయాలి. దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ ఏప్రిల్ 7 (వార్త వేదిక సూర్య ):-

దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్ శాఖ మరియు రెవెన్యూ శాఖ, ఫారెస్ట్ అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించిన దేవరకొండ నియోజక వర్గ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ దేవరకొండ నియోజకవర్గంలో పెండింగ్ ఇరిగేషన్ ప్రాజెక్టుల వేగవంతమైన పూర్తి, భూసేకరణ మరియు రైతులకు పరిహారం చెల్లింపుపై ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఇరిగేషన్, రెవెన్యూ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు దేవరకొండ నియోజకవర్గంలోని పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని సూచించారు. ఇరిగేషన్ రంగంలో అధికారులు, ఇంజనీరింగ్ నిపుణులు, కాంట్రాక్ట్ ఏజెన్సీలు సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి" అని ఆయన అన్నారు. ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ, అలాగే భూనిర్వాసితులకు (జొస్తేస్ ) తగిన పరిహారం ( ఆర్ అండ్ బి ) సకాలంలో అందజేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యవసాయానికి నీరందించే ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేసి, రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పెండ్లిపాకల రిజర్వాయర్ ముంపు గ్రామాలు గుడితండా, హరిజతండా, పత్యతండా, కారోబార్‌తండా భూములు, ఇళ్లు కోల్పోయిన నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలన్నారు. ప్రాజెక్టుల ద్వారా ప్రభావితమైన ప్రజల హక్కులు, జీవన ఉపాధి ప్రభుత్వ బాధ్యత అని, భూ నిర్వాసితుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం అని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. పెండ్లిపాకల ప్రాజెక్టు కింద భూములు, ఇండ్లు కోల్పోయిన నిర్వాహితులందరికీ పరిహారం, పునరావాసం కల్పించాలి. గాజీనగర్, శాఖవెళ్లి, నేరేడుగొమ్ము పరిధిలో ఉన్న భూములు మిస్సింగ్ సర్వే నెంబర్ వెంటనే సర్వే చేసి టైటిల్ ఇచ్చి, ప్రభుత్వం నుండి భూ నిర్వహితులకు నష్టపరిహారం చెల్లించాలి ఈ కార్యక్రమంలో ఎస్ సి బద్రు నాయక్, ఎఫ్ డి ఓ రాజ్ కుమార్, ఆర్డీవో రమణా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అనంత ప్రతాప్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నీలా,అరుణ, డి ఎఫ్ ఓ సంగీత, శ్రీనివాస్, ఈఈ లు సత్యనారాయణ, రాములు, జాదవ్ యాదవ్,డిఇ లు,రెవెన్యూ, ఇరిగేషన్, ఫారెస్ట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## రగ్బీ క్రీడాకారుడికి కేఎంపి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో 20 వేల ఆర్థిక సహాయం

**క్రీడలకు పేదరికం అడ్డుకారాదు**

**జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆడి మంచి పేరు తెచ్చుకోవాలి**

**మా ప్రోత్సాహం ఎల్లవేళలా ఉంటుంది**

**కే ఎం పీ హెల్పింగ్ హాండ్స్ వెల్ఫేర్ సొసైటీ కొండమల్లేపల్లి**



దేవరకొండ ఏప్రిల్ 7 ( వార్త వేదిక సూర్య):-

క్రీడలలో ఎదగడానికి పేదరికం అడ్డుకారాదని కేఎంపి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు అన్నారు. చింతకుంట్ల గ్రామపంచాయతీ పరిధిలోని డిఎం కుంట గ్రామానికి చెందిన అందుగుల శివలింగ స్వామి క్రీడాకారుడికి కేఎంపి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో మంగళవారం 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. చింతకుంట్ల గ్రామపంచాయతీ పరిధిలోని డిఎంకుంట గ్రామానికి చెందిన అందుగుల పెద్ద ముత్యాలు పెద్ద రమణ దంపతుల కుమారుడు శివలింగ స్వామి దేవరకొండ లోని బీసీ గురుకుల పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. రగ్బీ ఆటపై మక్కువతో ఎనిమిదవ తరగతి నుండే శిక్షణ ప్రారంభించాడు. కోచ్ ల సహకారంతో అంచలంచలుగా ఎదుగుతూ జాతీయస్థాయిలో ఆడే వరకు ఎదిగాడు. పలుమార్లు రాష్ట్రస్థాయిలో ఆడి పథకాలను సాధించాడు. ఈ నెల 20న బీహార్లో జరిగే జాతీయ పోటీలో పాల్గొనాల్సి ఉంది. ఆర్థిక సహాయం కోసం కేఎంపి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులను కోరగా సభ్యుల సహకారంతో 20 వేల ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా వారు క్రీడా విద్యార్థి శివకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఏరుకొండ రాము, కూన భానుచందర్, విప్పలపల్లి జితేందర్ యాదవ్, దండు రవికుమార్, అలుగుబెల్లి నాగార్జున రెడ్డి,పి సైదులు, అందుగుల వెంకటేష్, గ్యార యాదగిరి, బొడ్డుపల్లి మల్లికార్జున్, అందుగుల పరమేష్, ఎండి లతీఫ్, పొగాకు మల్లేష్ యాదవ్, భోనగిరి వెంకటేష్, మలికంటి ఆంజనేయులు, భూతరాజు అంజన్ కుమార్, మహేందర్, సత్యం, రాజేందర్, విటల్ తదితరులు పాల్గొన్నారు

## రైతులను ఇబ్బందులు పెడితే కఠిన చర్యలు

**ధాన్యం సేకరణ పై సమస్యలు ఉంటే జిల్లా స్థాయి కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 9963407064 కి తెలియచేయండి : జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ వెల్లడి**

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 7 (వార్తా వేదిక సూర్య )



రబీ ధాన్యం కొనుగోలు సందర్భంగా ఎవరైనా రైతులకు ఇబ్బందులు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ హెచ్చరించారు. మంగళవారం ఆయన నల్గొండ జిల్లా, శాలిగౌరారం మండల కేంద్రంలో భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డితో కలిసి పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అంతేకాక శాలిగౌరారం మండలం బైరవుని బండలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఈ రబీ సీజన్ లో ధాన్యం కొనుగోలుకుగాను 408 ధాన్యం కొనుగోలు కేంద్రాల లక్ష్యంగా రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రబీలో రైతులు పండించిన గ్రేడ్ “ఏ” ధాన్యానికి క్వింటాలుకు 2389/ రూపాయలు, సాధారణ రకం ధాన్యానికి క్వింటాల్ కు 2369 /- రూపాయల మద్దతు ధర చెల్లించి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నదని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని, కొనుగోలు కేంద్రాలలో ధాన్యం సేకరణ సవ్యంగా జరిగేందుకుగాను తనతోపాటు, రెవెన్యూ అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్, ఆర్డీవోలు, సంబంధిత తహసిల్దార్లు, పౌరసరఫరాల అధికారులు నిరంతరం ధాన్యం సేకరణను పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించారు.రబీ దాన్యం సేకరణకు సంబంధించి కొనుగోలు కేంద్రం నిర్వాహకులు లేదా ధాన్యం దిగుమతి చేసుకునే విషయంలో మిల్లర్లు రైతులను ఇబ్బందులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ధాన్యం సేకరణ పై సోషల్ మీడియాలో వచ్చే పుకార్లు, వదంతులను నమ్మవద్దని ఆయన కోరారు. రైతులు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందేందుకు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, ధాన్యం లో తేమ లేకుండా, తాలు,తరుగు ఉండకుండా ధాన్యాన్ని తూర్పారబట్టి తీసుకురావాలని కోరారు. అన్ని కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులు ఏర్పాటు చేశామని, టార్పాలిన్లు , తూర్పారబట్టే యంత్రాలు, తేమ కొలిచే యంత్రాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ధాన్యం మార్కెట్ కు వచ్చే అవకాశాలను బట్టి ఆయా ప్రాంతాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరుగుతున్నదని ఆయన తెలిపారు. కొనుగోలు కేంద్రాలు లేదా మిల్లర్ల వద్ద రైతులకు ఇబ్బందులు కలిగితే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ 9963407064 కు ఫోన్ చేసి తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు.స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై .అశోక్ రెడ్డి, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, మండల అధికారులు ఉన్నారు.

## నిత్యవసరాల ధరలు తగ్గించాలి : సిపిఐఎం

**పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ**

యాదాద్రి భువనగిరి ఏప్రిల్ 7 వార్తా వేదిక సూర్య

పేదల నిత్యావసరల ధరలు తగ్గించాలని 9వ వార్డు ఇంద్రమ్మ కాలనీ లో సింగన్నగూడెం వద్దా నిరసన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ మాట్లాడుతూ రోజు రోజుకు నిత్యవసర ధరలు పెరుగుతూ పేదల ప్రజలు రోజు పనికి పోయే కార్మికుల పై ధరలు ఇష్టం వచ్చినట్లు పెంచుతూ పేద ప్రజల రక్తాన్ని పిలుస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్పొరేషన్ శక్తులకే మద్దతు తెలుపుతూ సామాన్య ప్రజలకు నిత్యవసర ధరలు పప్పులు నూనెలు సబ్బులు జిఎస్టి తగ్గిస్తున్నానని చెప్తూ గొప్పలు చెప్తున్నా నరేంద్ర మోడీ ఈ పేదవాళ్ల తినుబండారాలు పెరుగుతుంటే కనిపించడం లేదా ధరలను అదుపు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయి యుద్ధం పేరుతో గ్యాస్ ఇతర దేశాల నుండి రాకపోవడం కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అసమర్థత పాలనగా చేస్తున్నది సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున గ్యాస్ పెట్రోలు డీజిల్ నిలువలు చాలా ఉన్నాయని గొప్పలు చెప్తున్న నరేంద్ర మోడీ పెద్ద పెద్ద పట్టణాల్లో గ్యాస్ లేక ఆటోలు క్యాబ్ కార్లు డ్రైవర్లు రెండు మూడు రోజులు లైన్ లో ఉండి అది 400 వందలు 500 వందల గ్యాస్ ఇవ్వడం తప్ప గ్యాస్ కొరత ఉన్నదని సరిగ్గా ఇవ్వడం లేదు ఆటో వారు క్యాబ్ వారు పనులు లేక పస్తులు ఉండే పరిస్థితి అప్పులు ఈ ఎం ఐ లు కట్టలేక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వస్తుంది అందుకే దేశ ప్రధాని మోడీ గారు మౌనం వీడి యుద్ధాన్ని ఆపాలని మంచి స్నేహితుడు డోనాల్డ్ ట్రంప్ కు చెప్పుకునే మోడీ గారు యుద్ధాన్ని ఆపాలని తెలుపాలని లేనిపక్షంలో భారతదేశం ఉన్న ప్రజలపై అనేక భారాలు పడుతున్నవి ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ కార్యవర్గ సభ్యులు గంధ మల్ల మాతయ్య పట్టణ నాయకులు కొలుపుల కృష్ణ చింతల శివ, కుచ్చుల నరసింహా, నోముల లక్ష్మి, హేమలత తదితరులు పాల్గొన్నారు






## 8,9,10 వార్డులలో డ్రైనేజ్ వాటర్ కి శాశ్వత పరిష్కారం

**సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి**

దేవరకొండ ఏప్రిల్ 7 (వార్త వేదిక సూర్య):-

కొండమల్లేపల్లి మండల కేంద్రంలో 8,9,10వ వార్డులలో అండర్ డ్రైనేజ్ వాటర్ సమస్యను ఉన్నందున గతంలో ఉన్న వారు వార్డు చివర్లో వదిలేవారు దీంతో వాటర్ అక్కడ నిల్వ ఉండి దుర్వాసన వచ్చేది. ఈ డ్రైనేజీ వాటర్ కి శాశ్వత పరిష్కారం చూపేందుకు వార్డులలో అండర్ డ్రైనేజీలను కలుపుతూ ఒక పెద్ద అండర్ డ్రైనేజ్ నిర్మాణం ప్రారంభించడం జరిగింది. ప్రారంభించిన అండర్ డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న నాణ్యమైన పనులు చేయాలని కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరి యుగంధర్ రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొడిదాల పద్మా వెంకటయ్య పంచారాజ్ ఏఈ ఇందిరా వార్డు సభ్యులు గంట మల్లేష్ మరియు అంజి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఇరిగేషన్, రెవిన్యూ, సర్వే అధికారులతో ప్రాజెక్టుల భూసేకరణ పై సమీక్ష సమావేశం

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 7 (వార్తా వేదిక సూర్య )



ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణానికి కావాల్సిన భూసేకరణ పనులను వేగవంతం చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో ఇరిగేషన్, రెవిన్యూ, సర్వే అధికారులతో ప్రాజెక్టుల భూసేకరణ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉదయ సముద్రం,అయిటిపాముల లిఫ్ట్ ఇరిగేషన్, మాద ఎడవల్లి, శివన్నగూడెం, డిండి, నక్కలగండి, ఏకేబియర్, పెండ్లిపాకల, చింతచెట్టు తండా ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ పనులను త్వరగా పూర్తి చేస్తే వర్ష కాలం వచ్చే లోపు ప్రాజెక్ట్ పనులు వేగవంతం చేయవచ్చని రెవిన్యూ, ఇరిగేషన్, సర్వే అధికారులు సమన్వయము చేసుకుంటూ భూ సేకరణ పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు.భూసేకరణ, పునరావాసం కల్పన,నష్ట పరిహారం చెల్లింపులలో ఆలస్యం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.భూసేకరణ ప్రక్రియలో ఎలాంటి తప్పులకు అస్కారం లేకుండా రైతులకు సమయానికి పరిహారం చెల్లించాలన్నారు.పునరావాస కేంద్రాలలో రోడ్లు, విద్యుత్, త్రాగు నీరు లాంటి మౌలిక వసతులు పూర్తిస్థాయిలో కల్పించాలని తెలిపారు.ఈ సమావేశానికి రెవిన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్,స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై .అశోక్ రెడ్డి, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి,ఇతర అధికారులు, ఇరిగేషన్ అధికారులు హాజరయ్యారు.

## మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది

**నకిరేకల్ మున్సిపల్ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి సూర్యా వర్**

నల్గొండ టౌన్ ఏప్రిల్ 7 /వార్తా వేదిక సూర్య/



ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం నకిరేకల్ లయన్స్ క్లబ్ .. నవ్య క్లబ్ ఆధ్వర్యంలో లయన్స ట్రస్ట్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు మెడికల్ క్యాంపు నిర్వహించి ఉచితంగా మందుల పంపిణీ చేయడం జరిగింది ముఖ్యఅతిథిగా నకిరేకల్ మున్సిపల్ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి సూర్య వర్ హాజరయ్యారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని మంచి ఆహారపు అలవాట్లతో ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని సూచించారు నకిరేకల్ లయన్స్ సంస్థల సేవలు వృద్ధాశ్రమం సేవలు బాగున్నాయని ప్రశంసించారు ఈ సందర్భంగా జడ్జి గారు వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్లు బ్రెడ్ అందజేశారు ట్రస్ట్ చైర్మన్ ఎన్ రామ్మోహన్రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నకిరేకల్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రేపాల సతీష్ నవ్య క్లబ్ అధ్యక్షురాలు ఎన్ రమాదేవి బచ్చు పల్లి ప్రకాష్ రావు ఒగోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కావ్య ట్రస్ట్ కార్యదర్శి వై యాదగిరిరెడ్డి డీసీలు డి సూర్యకుమార్ ఎర్ర శంభు లింగారెడ్డి బాణాల రామ్ రెడ్డి తాటికల్ సర్పంచ్ రవి నకిరేకల్ క్లబ్ కార్యదర్శి సూర్యచంద్రరావు నవ్య క్లబ్ కోశాధికారి వై రఘునమ్మ ఆడెపు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ ఆశ వర్కర్ అవార్డు అందుకున్న మేకల జ్యోతి

వలిగొండ : ఏప్రిల్7 (వార్తా వేదిక సూర్య)

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వరల్డ్ హెల్త్ డే సందర్భంగా బెస్ట్ ఆశ వర్కర్ అవార్డు ను అందజేశారు. వలిగొండ మండల పరిధిలోని వర్కట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గ్రామం సంగెం లో పనిచేస్తున్న ఆశ వర్కర్ మేకల జ్యోతి యాదాద్రి భువనగిరి జిల్లా డి ఎం హెచ్ ఓ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లాకు చెందిన డాక్టర్స్ సత్య సుమన్ కళ్యాణ్ ,డాక్టర్ జ్యోతి మరియు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతం మనందరి బాధ్యత



**రామన్నపేట ( వార్త వేదిక సూర్య ):** రామన్నపేట మండల కేంద్రంలోని సంజీవయ్య నగర్ ప్రాథమికోన్నత పాఠశాల ఆధ్వర్యంలో మంగళవారం 'ముందస్తు బడిబాట" కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ఆవాస ప్రాంతంలో ప్రతి ఇంటికి తిరుగుతూ తల్లిదండ్రులను కలిసి పిల్లలను పాఠశాలలో చేర్పించాల్సిందిగా అభ్యర్థించడం జరిగింది. ఐదు సంవత్సరములు నిండిన పిల్లలు కచ్చితంగా ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లో చేరాలని గ్రామ ఉపసర్పంచ్ మోటె రమేష్ ఈ సందర్భంగా తెలియజేశారు. వార్డు మెంబర్ కొమ్ము రామస్వామి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పౌష్టికాహారంతో పాటు ఉచిత యూనిఫారం, నోటు పుస్తకాలు,రాగి జావా ఇస్తున్నందున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పెద్ద మొత్తంలో పిల్లలను పాఠశాలలో చేర్చాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి జలజాక్షి ప్రభుత్వ పాఠశాలలో గుణాత్మక విద్య మరియు చక్కటి క్రమశిక్షణతో తరగతి గదులు నిర్వహిస్తున్నందున పిల్లల భవిష్యత్తును దృష్ట ఉంచుకొని ప్రభుత్వ పాఠశాలలో చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సునీత, పాఠశాల ఉపాధ్యాయులు పుష్పావతి, నాగయ్య ,అబ్దుల్ రహీం, కుమారస్వామి, సునీత పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మీచీ ల్యాబ్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉపాధి, ఉచిత ఉన్నత విద్యావకాశం



**రామన్నపేట ( వార్త వేదిక సూర్య ):** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, రామన్నపేట నందు మంగళవారం నాడు ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థుల కోసం ప్రముఖ ఫార్మా సంస్థ లిమీచీ ల్యాబ్స్‌లి ఆధ్వర్యంలో ప్రత్యేక నియామక ప్రక్రియ నిర్వహించబడింది. 'ఞఱ (సెల్ఫ్ డైరెక్టెడ్ టీమ్స్) – సంపాదిస్తూ చదువుకోండి'లిలి అనే వినూత్న కార్యక్రమం ద్వారా విద్యార్థులకు అటు ఉద్యోగంతో పాటు, ఇటు ఉచితంగా ఉన్నత విద్యను అందించే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టారు. మీచీ ల్యాబ్స్ ఎ= సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎంపిక ప్రక్రియలో విద్యార్థులకు రాత పరీక్ష మరియు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎంపికైన అభ్యర్థులకు సంస్థ యొక్క్ాఞ్రా× ఉత్పత్తి విభాగంలో టెక్నికల్ ట్రైనీలుగా నియామకం చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సి. జగదీష్, అధ్యాపకులు వి. నరసింహారావు, కిరణ్, అశోక్ రెడ్డి,, మాలే వెంకట్ రెడ్డి, రాజేశ్వరి, అశోక్ కుమార్, ఉపేందర్ రావ్, ఉమా రాణి మరియు విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు ఇటువంటి అద్భుతమైన అవకాశాలను సద్వినియోగం చేసుకొని కెరీర్‌లో స్థిరపడాలని అధ్యాపక బృందం ఆకాంక్షించింది.

# పెద్దబావి చాకంపల్లిలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**– సర్పంచ్ ఏర్పుల రజిత శ్రీరాములు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం**

**మోటకొండూరు,ఏప్రియల్ 7 వార్త వేధిక సూర్య:** మోటకొండూరు మండలం పెద్దబావి చాకంపల్లి పెద్ద గ్రామంలో గ్రామ సర్పంచ్ ఏర్పుల రజిత శ్రీరాములు ఆధ్వర్యంలో పశుసంవర్ధక శాఖ సహకారంతో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసే కార్యక్రమం నిర్వహించారు . కార్యక్రమంలో పశువైద్యాధికారుల బృందం గ్రామములోని పాడి పశువులకు, ఎద్దులకు ఉచితంగా టీకాలు వేసింది. ఈ సందర్భంగా ఏర్పుల రజిత శ్రీరాములు మాట్లాడుతూ సర్పంచ్ మాట్లాడుతూ.. పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా ముందస్తుగా టీకాలు వేయించడం వల్ల రైతులు ఆర్థిక నష్టాల నుండి బయటపడతారని తెలిపారు. గ్రామంలోని ప్రతి రైతు తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని వారు కోరారు. పశువుల పోషణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యాధి లక్షణాలు కనిపించినప్పుడు వెంటనే డాక్టర్లను సంప్రదించాలని అధికారులు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్,విలేజ్ లైవ్‌స్టాక్ అసిస్టెంట్ , వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పీఎం విశ్వకర్మ యోజన పథకం చేతి,కుల వృత్తి పేదలకు న్యాయం

**మోత్కూరు, ఏప్రిల్ 07 (వార్తా వేదిక సూర్య ):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం విశ్వకర్మ చేతి కుల వృత్తులకు 7 రోజులు శిక్షణ పూర్తి చేసుకున్న తర్వాత 4000 వేలరూపాయలు లబ్ధి దారునికి తన ఖాతాలో నేరుగా జమచేయడం చేస్తుందని భాజపా మండల ఉపాధ్యక్షులు,పనకబండ ఉపసర్పంచ్ రాధారపు మల్లేశం అన్నారు. మండలంలోని పనకబండ గ్రామానికి చెందిన నల్లపొగుల వెంకటేష్ ఇటివల పీఎం విశ్వకర్మ శిక్షణ పొందారని ఆయన మంగళవారం కుల వృత్తి పనిముట్లు పీఎం విశ్వకర్మ పథకానికి కిట్లు మంజూరైయ్యాయని వాటిని లబ్ధిదారుడు వెంకటేశంకు మంగళవారం మల్లేశం అందజేసినట్లు తెలిపారు కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన విశ్వకర్మ పథకం పేదలకు చేతి వృతుల వారికి ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. పీఎం విశ్వకర్మ చేతివృత్తులు



అంతరించి పోతున్న కల నైపుణం మళ్ళీ తిరిగి జీవం పోస్తుందన్నారు కేంద్ర ప్రభుత్వం కల్పిస్తున్న చేతి వృతుల దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లోతుకుంట రేణుక,బీజేపీ మండల ప్రధానకార్యదర్శి ఫైళ్ళ సతీష్ స్థానికులు లోతుకుంట అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ సాధన సమితి ఆధ్వర్యంలో అధికారులకు సన్మానం

**▶▶ నియోజకవర్గ సాధన సమితి ఆధ్వర్యంలో అధికారులకు సన్మానం**

**రామన్నపేట ( వార్త వేదిక సూర్య ):** రామన్నపేట ప్రత్యేక నియోజకవర్గం ఏర్పాటు చేయాలని రామన్నపేట సాధన సమితి ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులకు ఈ ప్రాంతం యొక్క చరిత్రను వివరిస్తూ అధికారులుగా వారి యొక్క సహకారం ఉండాలని సన్మాన కార్యక్రమం చేయడం జరిగినది. నియోజకవర్గ పునర్విభజనలో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాత నియోజక వర్గమైన రామన్నపేట ను పరిగణలోకి తీసుకోవాలని నియోజకవర్గానికి కావలసిన అన్ని రకాల ఆఫీసులు ఉన్నాయి. నియోజకవర్గ ఏర్పాటుకు మండలంలో ఉన్న అన్ని రకాల అధికారుల సహకారం కూడా అవసరం తప్పకుండా ఉంటుంది ప్రభుత్వానికి నివేదిక ప్రభుత్వ అధికారులు మాత్రమే ఇవ్వవలసి ఉంటుంది వారి సహకారం తప్పకుండా ఉండాలని ఒకప్పుడు రామన్నపేట నియోజకవర్గం లో ఎంతోమంది గొప్ప నాయకులు అధికారులు ఈ ప్రాంత అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యారని. ఈ ప్రాంతం యొక్క భౌగోళిక పరిస్థితులు ఈ ప్రాంత ప్రజల అభిప్రాయాలను ఈ ప్రాంతంలో ఉన్న మౌలిక సదుపాయాలను నియోజకవర్గశీ ఏర్పడితే అభివృద్ధికి కావలసిన వనరులు ఈ ప్రాంతంలో ఉన్నాయని రామన్నపేట నియోజకవర్గ ఏర్పాటుకు అధికారుల అవసరం తప్పకుండా ఉండాలని నియోజకవర్గ సాధన సమితి ఆధ్వర్యంలో రామన్నపేట సీఐ ఎన్ వెంకటేశ్వర్లుకు రామన్నపేట ఎస్సై డి నాగరాజుకు రామన్నపేట చరిత్రను వివరిస్తూ వారి యొక్క సహకారం ఉండాలని వారిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సాధన సమితి అధ్యక్షులు బొడ్డుపల్లి. లింగయ్య వర్కింగ్ ప్రెసిడెంట్లు ఎర్ర రమేష్ గౌడ్, ఎస్కే చాంద్, నియోజకవర్గ సాధన సమితి నాయకులు వర్తక వ్యాపార సంఘం నాయకులు పోతరాజు. శంకరయ్య, పిఆర్పిఎస్ నియోజకవర్గ అధ్యక్షులు వరికల్ గోపాల్, టిడిపి మండల అధ్యక్షులు ఎండి ఫజల్, తెలంగాణ ఉద్యమ నాయకులు రామన్నపేట మాజీ ఉపసర్పంచ్ గంగాపురం యాదయ్య, దళిత రత్న అవార్డు గ్రహీత తెలంగాణ ఉద్యమకారులు గడ్డం యాదగిరి , తెలంగాణ ఉద్యమకారులు డాక్టర్ నకిరేకంటి అశోక్, బిజెపి మండల నాయకులు తెలంగాణ ఉద్యమ నాయకులు ఏలూరు రవి, బీఎస్పీ మండల అధ్యక్షులు నకిరేకంటి. నరేష్ సాధన సమితి నాయకులు పెండెం రవీందర్ , బర్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.







# బాధితుడి వద్దకే వెళ్లి ఎఫ్ఐఆర్ నమోదు

**వలిగొండ, ఏప్రిల్ 7 (వార్తా వేదిక సూర్య):** ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా వెంటనే స్పందించి సహాయం చేయడం పోలీస్ శాఖ బాధ్యత అని మరోసారి నిరూపితమైంది. పోలీస్ స్టేషన్‌కు వెళ్లలేని స్థితిలో ఉన్న బాధితుడి వద్దకే వెళ్లి ఎఫ్ఐఆర్ నమోదు చేసిన ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మంగళవారం ఎం తుర్కపల్లి గ్రామానికి చెందిన ఉడుత నరసింహ అనే వ్యక్తిని అదే గ్రామానికి చెందిన మర్రి చంద్రయ్య అనే వ్యక్తి కర్ర తో కొట్టగా, గాయపడిన అతను స్థానిక రేణుకా దేవి హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా హాస్పిటల్ వారు ఎం ఎల్ సి కోసం పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వగా అతను పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు ఇవ్వలేని పరిస్థితిలో ఉండగా వెంటనే వలిగొండ ఎస్.ఐ. యుగేందర్ ఆదేశాల మేరకు, ఏఎస్ఐ జాఫర్, టెక్ టీమ్ కానిస్టేబుల్స్ అనిల్, శంకర్, మహిళ కానిస్టేబుల్ సింధు తో పాటు సంఘటన స్థలానికి స్వయంగా వెళ్లి బాధితుడిని పరామర్శించి, అతని నుండి ఫిర్యాదును స్వీకరించారు.

బాధితుడి పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, న్యాయం ఆలస్యం కాకూడదనే ఉద్దేశంతో సంఘటన స్థలంలోనే ఆన్-సైట్ ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసి, కేసును బి ఎన్ ఎస్ చట్టం ప్రకారం నమోదు చేశారు. పోలీస్ స్టేషన్‌కు వెళ్లలేని పరిస్థితిలో ఉన్నా కూడా ప్రజలు నిరాశ చెందాల్సిన అవసరం లేదని ఈ ఘటన స్పష్టంగా తెలియజేస్తోంది. యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసులు ప్రజల భద్రత కోసం ఎప్పుడూ సిద్ధంగా ఉంటారు. అవసరమైన సందర్భాల్లో పోలీసులు స్వయంగా ప్రజల వద్దకే వెళ్లి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటారు. ఈ సంఘటన పోలీసులు ప్రజలకు ఎంత దగ్గరగా ఉన్నారో, ప్రజల సమస్యలను ఎంత బాధ్యతగా తీసుకుంటారో చూపించే మంచి ఉదాహరణగా నిలిచింది.









# శోభనాద్రిపురం నీర్నేముల గ్రామాల సమస్యలు పరిష్కరించాలి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య**

**- పౌరుయాత్ర సందర్భంగా పలు సమస్యల పరిశీలన**

**రామన్నపేట, ఏప్రిల్ 7 (వార్తా వేదిక సూర్య):** శోభనాద్రి పురం, నీర్నెముల గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలపై ప్రభుత్వ యంత్రాంగం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి సమస్యలు పరిష్కరిం చాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం పోరు యాత్రలో భాగంగా శోభనాద్రిపురం, నీర్నెముల గ్రామంలో స్థానిక సిపిఎం నాయకుల తో కలిసి సమస్యలు పరిశీలన చేయడం జరిగింది. ఈ సందర్భం గా శోభనాద్రిపురం గ్రామంలో వడ్డెవాగుపై వంతెన నిర్మాణం చేయకపోవడంతో వందలాది మంది రైతులకు ఇబ్బందికరంగా మారిందని అన్నారు. స్మశాన వాటికకు ప్రధాన రహదారి కావడంతో చావుల సమయంలో మోకాళ్ళ లోతు నీళ్ల నుండి నడుచుకుంటూ పోవాల్సిన దుస్థితి ఏర్పడిందని అన్నారు. నీర్నెముల గ్రామంలో మంచినీటి ఓఎచ్ఆర్ ట్యాంకు నిచ్చెన శిథిలావస్థకు చేరినది సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికీ పట్టించుకోవడంలేదని గ్రామానికి అంతటికి ప్రధాన నీటి వనరు అయిన ట్యాంకును కడిగే పరిస్థితి లేదని అన్నారు. దాని మూల ంగా ప్రజారోగ్యం దెబ్బతినే ప్రమాదం ఉందని పలుమార్లు విన్నవించిన అధికారులు పట్టించుకోవడంలేదని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ప్రారంభించి రైతులకు నష్టం జరగకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ సర్పంచ్ బోయిని ఆనంద్,మండల కమిటీ సభ్యులు ఎండీ రషీద్,



మాజీ వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, శాఖ కార్యదర్శిలు గోగు లింగస్వామి, నాగటి లక్ష్మణ్,మేడి ముకుంద,కొమ్ము అంజయ్య, ఎండీ లతీఫ్, నాగటి అంజయ్య, పాల్వాయి చంద్రశేఖర్ రెడ్డి, వడ్లకొండ రమేష్,బోడిగె వెంకటేష్, నరేష్,బోయిని మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట-అమ్మానబోలు పల్లెవెలుగు బస్సును పునరుద్ధరించాలి

**- బస్సులు లేక విద్యకు దూరమవుతున్న విద్యార్థులు- మునిపంపుల గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం**



**రామన్నపేట, ఏప్రిల్ 7 (వార్తా వేదిక సూర్య):** రామన్నపేట- అమ్మనబోలు రూట్లో పల్లె వెలుగు ఆర్టీసీ బస్సులు పునరుద్ధరించి ప్రజలు, విద్యార్థుల సమస్యను పరిష్కరించాలని మునిపంపుల గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం ఆర్టిసి అధికారులను డిమాండ్ చేశారు. నల్లగొండ రీజినల్ మేనేజర్ జానీరెడ్డికి ఆర్ఎం కార్యాలయంలో వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా నిత్యం ఆర్టీసీ బస్సు సేవలు అందించి అనేకమందికి ప్రయాణానికి సుమగంగా ఉన్న బస్సు గత రెండు సంవత్సరాలు నుండి నడవకపోవడంతో విద్యార్థులు గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దుబ్బాక,మునిపంపుల పల్లివాడ,ఎన్నారం,బాచుప్పల సూరారం,తుర్కపల్లి గ్రామాల ప్రజలు నిత్యం అనేక అవసరాలు రీత్యా రామన్నపేట మండల కేంద్రానికి వస్తుంటారు, సుమారుగా 500 మంది విద్యార్థులు మండల కేంద్రంలో ఇతర ప్రాంతాల్లో విద్యాసంస్థల్లో విద్యనభ్యసిస్తున్నారు. కనీసం బస్సు సౌకర్యం లేక ప్రయివేటు వాహనాలను ఆశ్రయించి రోజుకు వంద రూపాయలు ఆర్థిక భారం మోయలేక అనేకమంది విద్యార్థులు చదువు బందు చేసి విద్యకు దూరమవుతున్నారు. భద్రత కరువై ప్రమాదాలకు గురవుతూ ప్రాణాలు కోల్పోతున్నారు. సుమారుగా తొమ్మిది గ్రామాలకు కనీసం పల్లె వెలుగు బస్సు రాకపోవడం అభివృద్ధికి తిరోగమానమని సమస్యను గుర్తించి వెంటనే రామన్నపేట-అమ్మనబోలు రూట్లో పల్లెవెలుగు బస్సును పునరుద్దరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు గంటెపాక శ్రీను, మాజీ వార్డు సభ్యులు బూడిద బిక్షం, సంజీవ, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివ కుమార్,డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గుండాల నరేష్,ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్,శ్రీకృష్ణ,నకిరేకంటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలి

**▶▶ తెలంగాణా జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా**



**యాదాద్రి భువనగిరి /ఏప్రిల్ 7 /వార్త వేధిక సూర్య** యాదాద్రి భువనగిరి జిల్లాలోని పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా లో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ అక్రిడియేషన్ కార్డులు అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, అలాగే హెల్త్ కార్డులు అన్ని కార్పొరేట్ హాస్పటల్లో చెల్లుబాట్లు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, రైల్వే పాసులు ఇవ్వాలని, ఆన్లైన్ చేసే విధానంలో సాంకేతిక లోపాలను సవరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట టీజేఏ మండల అధ్యక్షుడు సిహెచ్ రాజు, జిల్లా కార్యదర్శి గుర్రం మల్లేష్,గుర్రాల నాగరాజు,జర్నలిస్టులు నరేష్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రి భువనగిరి
సంపుటి : 1 సంచిక : 312
వార్త వేదిక సూర్య
యాదాద్రి భువనగిరి
బుధవారం,
ఏప్రిల్ 8, 2026

# అంజయ్య కుటుంబానికి అండగా నిలిచిన గ్రామస్తులు



**మోత్కూరు, ఏప్రిల్ 07 (వార్తా వేదిక సూర్య ):** కష్టాల్లో ఉన్న తోటి గ్రామస్థుడికి కుటుంబాన్ని ఆదుకునేందుకు అనాజీపురం గ్రామ ప్రజలు, యువత ముందుకు వచ్చి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నల్ల అంజయ్య కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని తెలుసుకున్న గ్రామస్తులు, యువకులు స్వచ్ఛందంగా విరాళాలు సేకరించారు. ఈ సేకరించిన డబ్బులు మంగళవారం రూ.53,500 నగదుతో పాటు, ఆ కుటుంబానికి తక్షణ అవసరాల నిమిత్తం 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. గ్రామ పెద్దలు, యువకులు కలిసి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ ఆర్థిక సహాయాన్ని అందజేసి వారికి భవిష్యత్ కూడా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అంజయ్య అకాల మరణంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న తమను గ్రామమంతా ఏకమై ఆదుకోవడం పట్ల ఆ కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమవుతూ కృతజ్ఞతలు తెలిపారు. ఒక నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన అనాజీపురం యువతను, గ్రామస్తులను పలువురు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

# మోత్కూరు మండలాన్ని నియోజకవర్గ కేంద్రంగా ప్రకటించాలి

**- బి.ఆర్.ఎస్.ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోము యాదవ్**



**మోత్కూరు, ఏప్రిల్ 07 (వార్తా వేదిక సూర్య );** నియోజవర్గ పునర్విభజనలో భాగంగా మోత్కూరు మండలాన్ని నియోజకవర్గ కేంద్రంగా ప్రకటించాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి ( బి. ఆర్. ఎస్.ఎస్ ) రాష్ట్ర ఉపాధ్యక్షులు జంగ సోము యాదవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ గత నాలుగున్నర దశాబ్దాలుగా నాడు రామన్నపేట నేడు తుంగతుర్తి నియోజకవర్గంలో పెద్ద మండలమైన మోత్కూరు మండలం అన్ని రంగాలలో వెనుకబడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో తాలూకా కేంద్రంగా కొనసాగిన మోత్కూరు పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్లుగానే ఉందన్నారు. గుండాల, ఆత్మకూరు (ఎం ) అడ్డగూడూరు,మోటకొండూరు మండలాలకు అనుసంధానంగా మోత్కూరును నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటుకు అన్ని అర్హతలు ఉన్నాయని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గ పోరులో బీసీ రిజర్వేషన్ సాధన సమితి ముందంజలో ఉండి నియోజకవర్గాన్ని సాధించే దిశగా కలిసికట్టుగా కృషి చేస్తుందని తెలిపారు

# అన్ని విషయ్యాలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**రామన్నపేట ఏప్రిల్ 07 (వార్తా వేదిక సూర్య );** రామన్నపేట మండలంలోని నిదానపల్లి గ్రామంలో మంగళవారం సాయంత్రం పోలీసులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. రామన్నపేట ఎస్ ఐ డి. నాగరాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ ఐ నాగరాజు మాట్లాడుతూ సైబర్ నేరాలపై జాగ్రత్తలు, కమ్యూనిటీ పోలీసింగ్ ప్రాధాన్యం, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, చైన్ స్నాచింగ్ నివారణ చర్యలపై గ్రామస్తులకు వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అలాగే పోక్సో చట్టంపై అవగాహన కల్పిస్తూ చిన్నారుల రక్షణలో సమాజ బాధ్యతను గుర్తుచేశారు. బాల్య వివాహాల నివారణపై చట్టపరమైన అంశాలను వివరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి అనుమానాస్పద ఘటనలను వెంటనే పోలీసులకు తెలియజేయాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది నరసింహ, సురేష్, మధు, గ్రామస్తులు, యువత పాల్గొన్నారు.




# దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**మోత్కూరు, ఏప్రిల్ 07 (వార్త వేదిక సూర్య):** చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారం కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం వస్తే అంబేద్కర్ అభయ హస్తం క్రింద రాష్ట్రంలో ఉన్నట్టువంటి ప్రతి దళిత కుటుంబానికి 12 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం ఇస్తానన్న హామీలను వెంటనే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి,,జిల్లా ఇంచార్జి కూరెళ్ల రమేష్ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఈ మేరకు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మోత్కూరుకు వచ్చిన మంగళవారం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాదిగ మాట్లాడుతూ దళితులకు మూడు ఎకరాల భూమి, జీవో నెంబర్ 58,59 హక్కు చట్టం కల్పిస్తూ పట్టాలు అమ్ముకునే హక్కును కల్పించాలని కోరారు. పారిశుద్ధ్య కార్మికులకు 4వ, తరగతి ఉద్యోగుల క్రింద గుర్తించి 20వేల రూపాయలు కనీస వేతనం ఇవ్వాలన్నారు. లీడ్ క్యాష్ పునరుద్ధరణ, తోళ్ల పరిశ్రమలను ఏర్పాటు చేసే మాదిగ యువతకు ఉపాధి కల్పించాలని కోరారు. ఎస్సీ కార్పొరేషన్ కు 15 వేల కోట్ల రూపాయలను మంజూరు చేసి ఏలాంటి ఆక్షేపం లేకుండా నేరుగా ప్రతి దళిత కుటుంబానికి 10 లక్షల రూపాయలు బ్యాంక్ రుణం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ విద్యాసంస్థలలో 25% ఉచిత విద్యను అమలు చేయాలని కోరారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఈ హామీలను తక్షణమే అమలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యేను కోరగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు రమేష్ మాదిగ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి బైరపాక నాగరాజు మాదిగ, మాదిగ యువసేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ క్యాసగాళ్ల రమేష్, జిల్లా కార్యదర్శి కొంపల్లి భాస్కర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంగి స్వామి, ఎం.ఎస్.ఎఫ్. జిల్లా కన్వీనర్ కొంపల్లి వెంకట్, ఆత్మకూరు (ఎం), మోత్కూరు, అడ్డగూడూరు మండలాల అధ్యక్షులు బోట్ల అనిల్ , కూరెళ్ల సైదులు, ఇటికాల ఆంజనేయులు, నాయకులు కూరెళ్ళ ఉదయ్, నత్తి కృష్ణ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడిలో పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించాలి

**- ఎమ్మెల్యే సామేల్**

**మోత్కూరు, ఏప్రిల్ 07 (వార్తా వేదిక సూర్య):** అంగన్వాడీలో పిల్లలకు, పౌష్టికాహారాన్ని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ కోరారు. మంగళవారం మున్సిపల్ కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఓ ఆధ్వర్యంలో సూపర్వైజర్, అంగన్వాడి టీచర్లకు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న చరవాణి (స్మార్ట్ ఫోన్లు) ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, వాటిని టీచర్లు సూపర్వైజర్లు పిల్లలకు బాలింతలకు తూ.చ. తప్పకుండా అందజేసేలా చూడాలన్నారు. అంగన్వాడి పిల్లలకు, బాలింతలకు అందించే పోషకాహారాలను ఈ స్మార్ట్ ఫోన్ల లోనే నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డి డబ్ల్యు ఓ నర్సింహ్మా రావు, సిడిపిఓ యామిని, తహశీల్దార్ పి.జ్యోతి,ఎంపీడీవో బాలాజీ నాయక్, మున్సిపల్ కమీషనర్ కే సతీష్ కుమార్ , మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ లింగాల నర్సిరెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మెన్ పేలపూడి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు కురిమిళ్ళ ప్రమీల, గనగాని శైలజ, పన్నాల శ్రీవిద్య సూపర్వైజర్లు జ్యోతి, మధురమ్మ, షమీం వాణి, యాకు పాషా అంగన్వాడి టీచర్లు,తదితరులు పాల్గొన్నారు.





# యువత గంజాయి, మద్యం మత్తు బానిసవుతున్నారు

- బెల్ట్ షాపుల నివారణకు చర్యలు తీసుకోండి
- ఫ్యూచర్ సిటీ ఏసీపీ ని కలిసిన మహేశ్వరం, కడ్తాల్ ఎమ్మార్పీఎస్ నాయకులు ఎర్ర గణేష్, అబ్బు రమేష్

**మహేశ్వరం, ఏప్రిల్ 07 (వార్తా వేదిక సూర్య):** గంజాయి, మద్యం నివారణకు చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఏసీపీ అన్నారు.

గంజాయి కి సంబంధించి ఎలాంటి సమాచారం ఉన్న పోలీస్ లకు తెలియజేయాలని అన్నారు. గ్రామాల్లో యువత గంజాయి మత్తుకు బానిసై ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తూ, అక్రమ గంజాయి రవాణా మరియు విక్రయాలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ నాయకులు పోలీసులను కోరారు. మహేశ్వరం మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఎర్ర గణేష్, కడ్తల్ మండలం ఎమ్మార్పీఎస్ నాయకుడు అబ్బు రమేష్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం మహేశ్వరం ఫ్యూచర్ సిటీ కమీషనరేట్ ఏసీపీ జానకి రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లోకి అక్రమంగా గంజాయి సరఫరా జరుగుతోందని, దీనివల్ల యువత దారి తప్పుతున్నారని తెలిపారు. గంజాయి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టడంతో పాటు, గ్రామాల్లో నడుస్తున్న బెల్టు షాపులపై కూడా కఠినంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

అదేవిధంగా సాయంత్రం సమయాల్లో గ్రామాల్లో యువతకు గంజాయి ప్రమాదాలపై అవగాహన సదస్సులు నిర్వహించాలని, పోలీసులు మరియు స్థానిక నాయకులు కలిసి చైతన్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దాసప్ప గారి కిరణ్, విజేందర్ , కె, మహేశ్, ఎర్ర స్వామి, బొల్లెపాక యాదయ్య, ఎర్ర సురేష్, తదితరులు పాల్గొన్నారు.



# దావూద్ గూడాలో మంచినీటి సమస్య లేకుండా చేస్తా

**- సర్పంచ్ హనుమంతు నాయక్ ఉప సర్పంచ్ తేజ నాయక్**



**మహేశ్వరం, ఏప్రిల్ 7 (వార్త వేదిక సూర్య):** మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం దావూద్ గుడా గ్రామంలో ఎండాకాలం వస్తే చాలు తాగునీళ్ల కోసమో గ్రామస్తులు అల్లాడాల్సిన పరిస్థితి వస్తుంది ఈ పరిస్థితి గత పది సంవత్సరాలుగా అదే పరిస్థితి ఉందని గ్రహించిన దావూద్ గుడా గ్రామ సర్పంచ్ ఉపసర్పంచ్ పాలకవర్గము గ్రామాలలో 8 బోర్లు వేయించరు, దావద్ గుడా గ్రామపంచాయతీలో గ్రామస్తులకు నీళ్లు అందించాలనే ఆలోచనతో మూడు బోర్లను దించారు, గ్రామస్తులు ఎన్నో సంవత్సరాలుగా గ్రామంలో ఎండాకాలం వస్తే తాగే నీళ్ల కోసం చాలా ఇబ్బందికరంగా ఉండేది కానీ ఇప్పుడు మా సమస్యలు తీర్చినందుకు దావద్ గుడా సర్పంచ్ కి ఉప సర్పంచ్ కి పాలకవర్గానికి ధన్యవాదాలు తెలుపురు, ఈకార్యక్రలో గ్రామ సర్పంచ్ హనుమతు,నాయక్, గ్రామ ఉప సర్పంచ్ ఆర్.తేజ నాయక్ వార్డు సభ్యులు ఆర్ బాలు నాయక్,ఎం,అనిత స్వామి నాయక్, వి.రవీందర్ నాయక్, ఎం . దేవేందర్ నాయక్, తర్య నాయక్,ఈశ్వర్ నాయక్, ఆర్.రవి నాయక్,ఆర్.రమేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు,




Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**